# వాయిస్ టుడే

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, జూన్ 4, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మెట్రో టాయ్ లెట్లకు యూజర్ చార్జీలు

**హైదరాబాద్, జూన్ 3, (వాయిస్ టుడే):** హైదరాబాద్‌లోని మెట్రో ప్రయాణికులకు అధికారులు షాకిచ్చారు. ఇకనుంచి మెట్రో స్టేషన్లలో పబ్లిక్ టాయిలెట్లు వినియోగించుకోవాలనుకుంటే ఛార్జీలు చెల్లించాల్సిందేనని నిర్ణయించారు. గతకొంతకాలంగా మెట్రో నష్టాలను తగ్గించుకునేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇటీవల రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో రాయితీని కూడా ఎత్తివేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి దీన్ని అమలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు తాజాగా పబ్లిక్ టాయిలెట్లపై మరో నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో మరుగుదొడ్డికి రూ. 5, మూత్ర విసర్జనకు రూ. 2 వసూలు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే కొన్ని మెట్రో స్టేషన్లలో మాత్రమే పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిని వినియోగించినందుకు ఇప్పటిదాకా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయలేదు. రాయితీ కోతలు, అధిక ఛార్జీలతో ఇబ్బందులు పడుతున్న మెట్రో ప్రయాణికులకు తాజాగా తీసుకున్న నిర్ణయం మరింత భారం కానుంది.

## టీడీపీతో బీజేపీ పొత్తు!

- రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయోజనాలు లక్ష్యం
- చంద్రబాబును ఢిల్లీకి పిలిచి అమిత్ షా చర్చలు
- నడ్డాతో కలిసి గంటకు పైగా కీలక సమాలోచనలు
- కర్ణాటకలో ఓటమితో దక్షిణాదిలో ఆత్మరక్షణలో బీజేపీ
- టీడీపీ సహకారంతో తెలంగాణపై ఫోకస్‌కు రెడీ
- ఇందుకు బదులుగా ఏపీలో టీడీపీకి సహకారం?

బీజేపీ, టీడీపీ మధ్య దాదాపు ఏడేళ్ల కిందట తెగిన బంధం మళ్లీ కలిసే సూచనలు కనిపిస్తున్నాయి. టీడీపీతో మళ్లీ పొత్తు పెట్టుకునే యోచనలో కమలం పార్టీ ఉంది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలు కావడం బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఆత్మరక్షణలో పడేసినట్లయింది. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాల్లో ఆ పార్టీ ఉనికి లేకుండా పోతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దక్షిణాదిలో పార్టీ బతికి బట్ట కట్టాలంటే.. తమకు ఎంతో కొంత బలమున్న తెలంగాణలో సత్తా చాటాల్సిన పరిస్థితి నెలకొంది.



**హైదరాబాద్, జూన్ 3 (వాయిస్ టుడే):** కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వం దూకుడు కారణంగా అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ తో పోటాపోటీగా బీజేపీ రేసులోనే నిలుస్తూ వచ్చింది. కానీ, ఇంతలోనే పార్టీలో అసమ్మతి వెలుగుచూడటం, కర్ణాటకలో పార్టీ ఓడటం తెలంగాణలో కొంత వెనకడుగు వేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చాయి. దానిని అధిగమించేందుకు టీడీపీ సహకారం తీసుకోవాలని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకోవాలని, ఇందుకు బదులుగా పరస్పర ప్రయోజనాల కింద ఏపీలో టీడీపీకి తాము సహకారం అందించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇందు కోసమే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీకి ఆహ్వానించినట్లు స్పష్టమవుతోంది. అమిత్ షా ఆహ్వానం మేరకు శనివారం ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు.. ఆయనతో భేటీ అయ్యారు. సుమారు గంటసేపు జరిగిన భేటీలో చర్చలు అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవి ప్రాథమిక చర్చలు మాత్రమేనని, భవిష్యత్తులో మరింత నిర్మాణాత్మకంగా జరుగుతాయని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

### జగన్ తో కటీఫ్ చేస్తేనే..

ఓవైపు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి కేంద్రంలోని బీజేపీ సర్కారు పూర్తి అండదండలు అందిస్తుందన్న అభిప్రాయాలున్నాయి. ఈ తరుణంలో తెలంగాణలో టీడీపీ సహకారం తీసుకోవాలంటే ఏపీలో కూడా బీజేపీ స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేస్తున్నాయి. రాజకీయాల్లో పరస్పర ప్రయోజనాల కోసం పనిచేసినప్పుడు.. ఇరు వర్గాలు ఆ ప్రయోజనాలను గౌరవిస్తేనే సఖ్యత ఏర్పడుతుందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. బీజేపీ, టీడీపీ రెండూ ఈ విషయాన్ని గుర్తించినట్లు అర్థమవుతోందని విశ్లేషిస్తున్నాయి. ఈ మేరకు రెండు రాష్ట్రాల్లో పరస్పర సహకారానికి చంద్రబాబు వద్ద అమిత్ షా ప్రతిపాదన చేసినట్లు భావిస్తున్నాయి. అయితే ప్రస్తుతం జరిగినవి

- మిగతా 2వ పేజీలో

## టీఎస్‌పీఎస్సీ లీకుల కేసులో ఇంకెన్ని అరెస్టులు ?



**హైదరాబాద్, జూన్ 3, (వాయిస్ టుడే):** మొదట పేపర్ లీక్.. తర్వాత కాపీయింగ్.. తర్వాత మాల్ ప్రాక్టీస్ ఇలా చెప్పుకుంటూ పోతే టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో అనేక కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపుగా ప్రతి రోజూ అరెస్టులు చూపిస్తున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం నుంచే కాకుండా వివిధ పరీక్షా కేంద్రాల నుంచి కూ డా పేపర్లు బయటకు వెళ్లాయని చెప్పి తాజాగా కీలక సూత్రధారిగా విద్యుత్ శాఖ డీఈ రమేష్‌ని అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఆయనను కస్టడీకి తీసుకుని అసలు కుట్రను బయటకు లాగాలని

- మిగతా 2వ పేజీలో

## 5 రాష్ట్రాలకు రెడీ అవుతున్న ఎన్నికల సంఘం




**హైదరాబాద్, జూన్ 3, (వాయిస్ టుడే):** తెలంగాణ సహా ఈ ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల జరిపేందుకు కేంద్రం ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చవరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యే అధికారులు బదిలీలు, పోస్టింగులకు

- మిగతా 2వ పేజీలో

## సీబీఐ విచారణకు అవినాష్ హాజరు



**హైదరాబాద్, జూన్ 3, (వాయిస్ టుడే):** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి సీబీఐ ఎదుట హాజరయ్యారు. మే 31న అవినాశ్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సీబీఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆయన ఈ విచారణకు హాజరయ్యారు. కాగా మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో

- మిగతా 2వ పేజీలో


## రైతు దినోత్సవ సభలో కలెక్టర్



**ఖమ్మం, జూన్ 3, (వాయిస్ టుడే ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆహార్యం మారింది. ప్యాంటు, షర్ట్ టో ఇన్ షర్ట్ చేసి కనిపించే కలెక్టర్ శనివారం విభిన్నంగా సాంప్రదాయ దుస్తులతో కనిపించి అందర్నీ ఆకట్టుకున్నారు. అచ్చు అన్నదాతలా ఆయన పంచె కట్టులో కనిపించారు. తెల్లటి చొక్కా, జరీ అంచు పంచెలో ఆయన మెరిసిపోయారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం నిర్వహించారు. జిల్లాలోని 67 వ్యవసాయ క్లస్టర్ల రైతు వేదికలు సంబురాలుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల్వంచ మండలంలోని జగన్నాథపురం రైతు దినోత్సవ వేడుకలలో

- మిగతా 2వ పేజీలో

## మెదక్ లో కిలేడీ లేడీ



**మెదక్, జూన్ 3, (వాయిస్ టుడే):** డబ్బుంటేనే కిక్.. అందునా అధిక వడ్డీ వస్తుందంటే, ఎవరు టెంప్ట్ అవ్వకుండా ఉంటారు చెప్పండి? నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చని భావించి, వెంటనే ముందుకొస్తున్నారు. అలాగే ఒక మహిళ అధిక వడ్డీ వస్తుందని, తనకు తెలిసిన ఓ మహిళకు అప్పుగా భారీ డబ్బులు ఇచ్చింది. తీరా వడ్డీ అడిగే సమయానికి ఆమె ప్లేటు ఫిరాయించడంతో.. లబోదిబోమంటోంది. ఆ కిలాడీ లేడీ పన్నిన పన్నాగానికి.. పాపం ఆ మహిళ రూ. 41 లక్షలకు పైగా డబ్బులు పోగొట్టుకోవలసి వచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే..మెదక్‌లోని జేఎన్‌రోడ్డులో కృష్ణవేణి, హన్మంత్ అనే దంపతులు నివాసముంటున్నారు. వీళ్లు పాపన్నపేట మండలం పొడ్చన్‌పల్లిలో ఉన్న తమ నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాల

- మిగతా 2వ పేజీలో

## దేశమంతా తెలంగాణ అభివృద్ధిపై చర్చ


### దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్ విస్తరిస్తుంది.. రైతు దినోత్సవంలో కల్వకుంట్ల కవిత



**సదాశివనగర్:** సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణలో వ్యవసాయం పండగలా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. వ్యవసాయం అంటే దండగ అన్న దగ్గరి నుంచి వ్యవసాయం అంటే పండగ అన్న దగ్గరకు సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా తెలంగాణలో రైతుల అభివృద్ధిపై చర్చ జరుగుతోందని తెలిపారు. గతంలో రైతులంటే చిన్నచూపు ఉండేదని, కానీ ఇప్పుడు రైతులు గల్లా ఎగరేసుకునే పరిస్థితికి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని చెప్పారు. రైతులు అప్పులు లేకుండా ఎప్పటికీ చేతిలో డబ్బు ఉండేలా, ఎవరినీ చేయిచాచి అడగవద్దన్న లక్ష్యం కోసం సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్ పట్ల రైతులు ఆధరణ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని సదాశివనగర్ మండలం పద్మాజీవాడలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సురేందర్ తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. "తెలంగాణ మోడల్ అంటే ఏంటి అని ఇతర ప్రాంతం నుంచి వచ్చిన మిత్రులు అడిగారు. నదీ జలాలను 610 మీటర్ల పైకి ఎత్తిపోసి పొలాలకు నీళ్లు ఇవ్వడమే తెలంగాణ మోడల్ అని చెప్పాను . ఐదేళ్లలో 65 లక్షల మంది రైతులకు రూ. 65 వేల కోట్లు

- మిగతా 2వ పేజీలో

## హైదరాబాద్‌లో భిన్న వాతావరణం..



**హైదరాబాద్, జూన్ 3, (వాయిస్ టుడే):** ఎండ కుజడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది. వేసవి కాలంలో భిన్న వాతావరణం చోటు చేసుకుంది. ఓ వైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి.. మరోవైపు ఎండలు మండిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రంలో దిగుబడి పెరిగింది: మంత్రి ఎర్రబెల్లి




**వరంగల్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు రైతు దినోత్సవం సందర్భంగా ఎనుమాముల మార్కెట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సీపీ రంగనాథ్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గతంలో నిత్యం కరెంటు కోతలతో మోటర్లు కాలిపోయేవి, ఐదు గంటల కరెంటు కూడా సక్రమంగా ఇవ్వలేని పరిస్థితి. గతంలో బోర్లు కూడా పడని నేలలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాల పెరిగాయి. దేశం లో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ఒకప్పుడు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో మూడు లక్షల 50 వేల మెట్రిక్ టన్ల దిగుబడి పెరిగింది. 57,801 కోట్ల రూపాయల రైతుబంధు ఇప్పటివరకు ఇచ్చాం. 4,339 కోట్ల రూపాయలు రైతు బీమా ఇచ్చాం. రైతులందరూ తెలంగాణ రాకముందు ఎలా ఉంది? తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా ఉందో మీరే బేరీజు వేసుకోవాలి. రైతు లు పండించిన ప్రతీ గింజ కొంటున్నాము. జూన్ 15 లోపు అలాగే నవంబర్ 10 లోపు నాట్లు వేసుకుంటే... అకాల వర్షం వల్ల పంట నష్టం అవ్వదు. రైతులు ఈ దిశగా ఆలోచించాలి. ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.

## జలాల్ పూర్ రైతు దినోత్సవంలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి

**యదాద్రి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామ రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు దినోత్సవంలోతెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారి పాల్గొన్నారు. సీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయం ఒక పండుగ లా జరగాలని దశాబ్ది ఉత్సవాల్లో మొట్ట మొదటి రోజు రైతు దినోత్సవం గా ఎంచుకున్నారు. పది సం క్రితం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రటి బీడు వారిన భూములు కనిపించేవి ఇప్పుడు పచన్ని చెట్ల తో చెరువులు నీళ్లతో నుండి కన్పిస్తున్నాయి. తెలంగాణ వచ్చాక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీగా పంట దిగుబడి వస్తుంది. దినికి కారణం ప్రభుత్వం ఇచ్చే ఉచిత 24గంటల కరెంటు,రైతు బంధు పెట్టుబడి కారణం. రాష్ట్రం సంపాదించుకున్నాక ఎరువుల కొరత లేకుండా పోయింది.

## 290 కు చేరిన మృతులు



- అంతకంతకూ పెరుగుతున్న బాధితులు
- సిబ్బంది నిర్లక్ష్యమే కారణం
- కవచ్ సిస్టమ్ ఏమైంది...

**భువనేశ్వర్, జూన్ 3, (వాయిస్ టుడే):** ఒడిశాలో రైలుపట్టాలపై మరణ మృదంగం మోగింది. శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 288కి చేరింది. 1000 మందికి పైగా గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికార వర్గాలు తెలిపాయి. రాత్రివేళ ప్రమాదం చోటుచేసుకోవడంతో.. బోల్తాపడిన బోగీల్లో చాలా మంది ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవలి కాలంలో దేశంలో చోటుచేసుకున్న అతిపెద్ద రైలుప్రమాదం ఇదేనని భావిస్తున్నారు. బాధితుల్లో బెంగాల్‌వాసులే ఎక్కువమంది ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద ఘటనపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఈ ఘోర రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. బోగీల నుంచి మృతదేహాల వెలికితీత కొనసాగుతోంది. సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు ఆర్మీ సైతం పాల్గొంటోంది. భువనేశ్వర్ సహా బాలేశ్వర్, భద్రక్, మయూర్‌భంజ్, కటక్‌లోని ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరోవైపు క్షతగాత్రుల్లోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల్లో బెంగాలీవాసులే ఎక్కువ మంది ఉన్నారనేది ఒక అంచనా. ఇక మృతుల్లో, గాయపడిన వాళ్లలో తెలుగువాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

ఒడిశా రైలు ప్రమాదంపై నిపుణుల బృందం ప్రాథమిక నివేదిక. గార్డ్ బ్రేక్ వ్యాన్, హాల్ కోచ్‌లు మెయిన్ లైన్‌పై ఉన్నాయి. మొదట సిగ్నల్ ఇచ్చినా.. ఆ తర్వాత దాన్ని ఆపేశారు. దీంతో కోరమాండల్ రాంగ్

## 60 వరకు ఏపీ మృతులు

**విజయవాడ, జూన్ 3, (వాయిస్ టుడే):** ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్ లో శుక్రవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారు. ట్విట్టర్ వేధికగా ప్రమాదంలో ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వివరించారు. అలాగే రైల్వే అధికారులతో మాట్లాడి ఏపీకి చెందిన బాధితుల వివరాలను సేకరిస్తున్నామని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 50 నుంచి అరవై మంది చనిపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ విషయాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఓ టీంను ఒడిశా పంపించింది. అమర్ నేతృత్వంలోనే బృందం ఒడిశా అధికారులతో మాట్లాడి మృతుల వివరాలు తెలుసుకుంటోంది. కోరమాండర్ ఎక్స్ ప్రెస్ లో ఎక్కి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన

- మిగతా 2వ పేజీలో

## టీడీపీతో బీజేపీ పొత్తు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాథమిక చర్చలే అయినందున.. భేటీ ఫలితాలను నిర్ధారించలేమని, తదుపరి జరిగే చర్చల్లోపు ఇరు వర్గాల నుంచి వచ్చే సంకేతాలే ప్రధానమవుతాయని పేర్కొంటున్నాయి. కానీ, తెలంగాణలో డిసెంబరులో జరగనున్న ఎన్నికలకే కాకుండా 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు, ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటినుంచే సమగ్ర వ్యూహం రూపొందించుకుని రంగంలోకి దిగాలని బీజేపీ నిర్ణయించిందని ఆ వర్గాలు తెలిపాయి. అందుకే చంద్రబాబుతో వివిధ విషయాలపై అమిత్ షా కూలంకషంగా చర్చించారని పేర్కొన్నాయి. తెలంగాణలో టీడీపీకి స్నేహహస్తం అందించడంతోపాటు ఏపీలో జగన్ విషయంలో పైకి కనిపించిన సానుకూలత తమకేమీ లేదని బీజేపీ అగ్రనేతలు త్వరలోనే సంకేతాలు పంపవచ్చునని ఈ వర్గాలు భావిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల విషయం ఎలా ఉన్నా.. ఏపీ, తెలంగాణలో పరిస్థితులు వేరని, అన్నింటినీ బేరీజు వేసుకుని రంగంలోకి దిగాలని బీజేపీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.

## టీఎస్‌పీఎస్సీ లీకుల కేసులో ఇంకెన్ని అరెస్టులు?

(మొదటి పేజీ తరువాయి)

అనుకుంటున్నారు. డీఈఈ రమేష్ హైదరాబాద్‌లోని లంగర్ హౌజ్ ప్రాంతానికి చెందిన ఓ పరీక్షా కేంద్రం ఇన్విజిలేటర్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఆయన ద్వారా ప్రశ్న పత్రాలను తెప్పించారు. పరీక్ష ప్రారంభమైన ఐదు నిముషాల్లోనే రమేష్‌కు వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరేదని వెంటనే ఆయన సమాధానాలు సిద్ధం చేసి ఎంపిక చేసిన అభ్యర్థులకు బ్లూటూత్ ద్వారా చేరవేసేవారని సిట్ గుర్తించింది. సమాధానాలు సిద్ధం చేసేందుకు ఆర్టీసీ క్రాస్ రోడ్, మలక్‌పేటలలో రమేష్ రెండు ప్రత్యేక కార్యాల యాలు ఏర్పాటు చేసుకున్నర్నా. వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరవేసినందుకు ఇన్విజిలేటర్‌తో రమేష్ ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా కొంత మొత్తం చెల్లించినట్టు గుర్తించారు. పరీక్షలకు హాజరైన 11 మంది అభ్యర్థులకు చెవిలో ఇమిడిపో యేలా బఠాణి గింజంత స్పీకర్ అమర్చి వాటి ద్వారా సమాధానాలను చేరవేసి నట్టు సిట్ గుర్తించింది. పరీక్ష అనంతరం చెవిలో నుండి దాన్ని బయటికి తీసేందుకు మ్యాగ్నటిక్ పరికరాన్ని విని యోగించినట్లు నిర్ధారించారు. ఇప్పటివరకు పేపర్ లీకేజీ కేసులో సిట్ 43 మందిని అరెస్టు చేసింది. పేపర్ లీకేజీతో సంబంధం ఉన్న 50 మందిని కమిషన్ డిబార్ చేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ కేసు దర్యాప్తులో ఎలక్ట్రానిక్ డివైజ్‌ల వినియోగం బట్టబయలు కావడం సంచలనంగా మారింది. ఈ హైటె–క్ వ్యవహార మంతా.. మలక్‌పేట్ కేంద్రంగా కొనసాగినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. మలక్‌పేట్ నుంచి పరీక్ష హాల్‌లోని అభ్యర్థులకు మైక్రో వైర్‌లెస్ పరికరం ద్వారా రమేష్ బృందం సమాధానాలు చెప్పారు. రమేష్ ద్వారా ఒకరి నుంచి మరొకరికి మొత్తం 40 మందికి ఏఈ పేపర్ చేరింది. ఈ 40 మంది అభ్యర్థులను గుర్తించే పనిలో సిట్ బృందం పడింది. కొన్ని నెలలుగా విధులకు దూరంగా ఉంట–న్న డీఈ రమేష్‌పై గతంలోనూ పలు రకాల కేసులు ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఇన్ని కోణాలు వెలుగులోకి వస్తుంటే.. అసలు టీఎస్‌పీఎస్సీ కార్యాలయం నుంచి కకయిన కేసు వెనక్కి పోతుందేమో అన్న ఆందోళన కొంత మందిలో వ్యక్తమవుతోంది.

## 5 రాష్ట్రాలకు రెడీ అవుతున్న ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఎన్నికల ప్రధానాధికారులకు ఈసీ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. ఎన్నికల విధుల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకునే అధికారులు ఎవరూ తమ సొంత జిల్లాల్లో పని చేయకుండా చూడాలాని ఆదేశించింది. అలాగే గత నాలుగేళ్లలో మూడు సంవత్సరాల నుంచి ఒకే జిల్లాలో పని చేస్తున్న వారిని, 2024 జనవరి 31వ తేదీ నాటికి మూడేళ్లు పూర్తి చేసుకోబోతున్న వారిని సైతం బదిలీ చేయాలని సూచించింది. వచ్చే జూలై 31వ తేదీ లోపు బదిలీల ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ ఏదైనా కారణం చేత బదిలీ చేయడం కష్టం అయితే అందుకు కారణాన్ని సీఈఓ ద్వారా తెలియజేస్తే అవసరమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఎన్నికల విధుల్లో భాగమయ్యే అధికారులు తమకు అభ్యర్థులు, రాజకీయ నేతలతో ఎలాంటి దగ్గరి బంధుత్వం లేదని, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీకి రెండు రోజుల ముందులోగా డిక్లరేషన్ సమర్పించాలని ఆదేశించింది. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని స్పష్టం చేసింది. 2013 డిసెంబర్ 17వ తేదీ వరకు మిజోరం ఎన్నికల గడవు ముగుస్తుండగా.. ఛత్తీస్ గఢ్ వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ, మధ్యప్రదేశ్ వచ్చే ఏడాది జనవరి 6వ తేదీ, రాజస్థాన్ వచ్చే ఏడాది 14వ తేదీ, తెలంగాణ వచ్చే ఏడాది జనవరి 16వ తేదీకి ముగియనుంది. ఎన్నికల సంఘం ఇటీవలే కీలక సంస్కరణ వైపు అడుగులు వేసింది.

## సీబీఐ విచారణకు అవినాష్ హాజరు

(మొదటి పేజీ తరువాయి)

సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి. ముందస్తు బెయిల్ షరతుల్లో ప్రతి శనివారం సీబీఐ ఎదుట హాజరు కావాలని షరతు వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు జూరు చేస్తూ వెకేషన్ బెంచ్ తీర్పునిచ్చింది. అవినాష్ దాఖలు చేసిన పిటిషన్ పై పలు దఫాలుగా సుధీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం..షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. ప్రతి శనివారం సీబీఐ విచారణకు హాజరుకావాలని చెప్పింది. అనుమతి లేకుండా దేశం విడిచి పెట్టి వెళ్లరాదని సూచించింది. వివేక హత్య కేసులో విచారణ నుంచి అవినాష్ రెడ్డికి ఊరట లభించినట్టైంది.

## రైతు దినోత్సవ సభలో కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అనుదీప్ సంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొన్నారు.విధి నిర్వహణలో ఎప్పుడూ ఫ్యాంట్, షర్ట్ ధరించి ఇన్ షర్ట్ తో కనబడే.. కలెక్టర్ సంప్రదాయ దుస్తులతో, మెడలో పచ్చని కండువా ధరించి అచ్చంగా అన్నదాతలా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. రైతు దినోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో రైతులుహాజరయ్యారు. రైతు వేషధారణ లో ఉన్న కలెక్టర్ ను రైతులు పలకరించారు..

## మెదక్‌లో కిలేడీ లేడీ

(మొదటి పేజీ తరువాయి)

భూమిని కొంతకాలం క్రితం రూ.60 లక్షలకు అమ్మారు. అప్పటి నుంచి తెలిసిన వారికి వడ్డీకి డబ్బులు ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా.. కృష్ణవేణికి కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌కు చెందిన వడ్డీవ్యాపారం చేసే ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. నీ దగ్గరున్న డబ్బిస్తే.. అధిక వడ్డీ ఇప్పిస్తానని కృష్ణవేణిని నమ్మించింది. తనకు ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో.. కృష్ణవేణి తన భర్తకు తెలియకుండా ఆ మహిళకు మూడేళ్ల వ్యవధిలో రూ.32 లక్షలు ఇచ్చింది. డబ్బు ఎప్పుడు ఇస్తావని అడిగిన ప్రతీసారి.. వడ్డీతో సహా ఇస్తానని చెప్తూ వచ్చింది. మూడేళ్లు గడిచినా నయా పైసా ఇవ్వకపోవడంతో.. కృష్ణవేణికి అనుమానం వచ్చి, విషయాన్ని తన భర్త హన్మంత్‌తో సహా కుటుంబసభ్యులకు తెలియజేసింది.అప్పుడు హన్మంత్ సదరు మహిళతో మాట్లాడగా.. ఆమె మరో ప్లాన్ వేసింది. తనకు మరో 9.40 లక్షలు ఇస్తే మొత్తం 41.40 లక్షలు అవుతుందని.. అందుకు తాను వడ్డీతో కలిపి మొత్తం రూ.57 లక్షలు ఇస్తానని నమ్మబలికింది. దాంతో హన్మంత్, అతని కొడుకు కలిసి ఆమె అకౌంట్‌కి డబ్బులు పంపించారు. అయితే.. అనుకున్న సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో, వాళ్లు సదరు మహిళను నిలదీశారు. అప్పుడు ఆ మహిళ, అసలు మీరు నాకు డబ్బులే ఇవ్వలేదంటూ ప్లేటు ఫిరాయించారు. దీంతో వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి విచారించగా.. వాళ్లు తనకు డబ్బులు ఇవ్వలేదని, వారివద్ద సాక్ష్యం ఉంటే కోర్టుకు వెళ్లమని చెప్పింది. ఈ దెబ్బకు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# 290కు చేరిన మృతులు

(మొదటి పేజీ తరువాయి)

ట్రాక్‌పైకి వెళ్లాల్సి వచ్చింది. కోరమాండల్‌కు సిగ్నల్ లభించకపోవడంతో ప్రమాదం. లూప్ లైన్‌లో ఉన్న గూడ్స్‌ను కోరమాండల్ ఢీకొట్టింది.సాయంత్రం 6.55కు ప్రమాదం. కోరమాండల్ ట్రైన్ 21 బోగీలు పట్టాలు తప్పాయి. కోరమాండల్ ఇంజిన్ గూడ్స్‌ట్రైన్ ట్రాక్‌లోకి దూసుకెళ్లింది.ఒడిశా రైలు ప్రమాదంలో 300కు మృతులు చేరొచ్చని అంచనా. వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు. భువనేశ్వర్, కటక్ చుట్టుప్రక్కల ఆస్పత్రుల్లో గాయపడ్డవారికి చికిత్స. 2 రైళ్లలో తెలుగువాళ్లు 200 మంది ఉండొచ్చని అంచనా. కోరమండల్ రిజర్వేషన్ జాబితాలో పలువురు తెలుగువాళ్లు. చనిపోయినవాళ్లలో ఎక్కువమంది తమిళ ప్రయాణికులు. కాసేపట్లో భువనేశ్వర్‌కు ప్రధాని మోడీ.ఒడిశా రైలు ప్రమాద స్థలిని పరిశీలించేందుకు ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి బయలుదేరారు. ఘటనాస్థలిలో అధికారులతో సమీక్షించి.. తర్వాత కటక్ ఆస్పత్రిలో క్షతగాత్రులను ప్రధాని పరామర్శించనున్నారు. శనివారం ఉదయం రైలు ప్రమాదంపై ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్షించారు.ప్రమాదంపై బెంగాల్ సీఎం మమత బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని.. ప్రమాద కారణాలపై కేంద్రం దర్యాప్తు చేయాలని వ్యాఖ్యానించారు. బాధితులకు సరైన వైద్యం అందాలని ఆమె అన్నారు. రైలు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆమె సందర్శించారు. అధికారులతో మాట్లాడి సహాయకచర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను మూడు సార్లు రైల్వే మంత్రిగా పనిచేశానని, గతంలో జరిగిన ఘటనలకు జరిగినట్లే ఈ ప్రమాదంపైనా విచారణ జరపాలన్నారు.ఒడిశా రైలు ప్రమాద ఘటనలో సహాయక చర్యలు పూర్తయినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా.. మరోవైపు రైల్వే ట్రాకుల పునరుద్ధరణ పనులు కూడా మొదలు పెట్టినట్లు చెప్పారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపడతామని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.తమిళనాడు మంత్రుల బృందం ఒడిశా చేరుకుంది. ప్రత్యేక వాహనంలో ప్రమాదం స్థలానికి ఉదయనిధి స్టాలిన్ సహా మరో ముగ్గురు మంత్రులు బయలుదేరారు.ఇటీవల కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదం ఇదేనని అధికారులు భావిస్తున్నారు. ఒడిశా ప్రభుత్వం శనివారం సంతాపదినంగా ప్రకటించింది.. కోరమండల్ ట్రైన్ యాక్సిడెంట్‌లో గాయపడిన వారికి సాయాన్ని అందించడానికి, అలాగే రక్తదానం చేసేందుకు యువత పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలివస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఒడిశా ఘోర రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇక ఈ ఘోర ప్రమాదంపై పలువురు ప్రపంచ దేశాల అధినేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, తైవాన్ ప్రెసిడెంట్ త్సాయ్ ఇంగ్ – వెన్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్, శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్, యూఎస్ జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాబా కోరోసి, తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ ఘోర ప్రమాదం నుంచి ఉపశమనం కోసం అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధమని



ఆయా దేశాలు ప్రకటించాయి.ఒడిశాలో ప్రమాదానికి గురైన కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో రైలులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారి వివరాలను రైల్వే శాఖ తెలిపింది. తమ గమ్యస్థానాలు చేరేందుకు కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో షాలిమర్‌లో 39మంది, సంత్రగచ్చిలో 12 మంది ఖరగ్‌పూర్‌లో 21 మంది, బాలాసోర్‌లో ముగ్గురు రైలు ఎక్కినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలులో ఏపీకి చెందిన మొత్తం 68 మంది ప్రయాణికులు ఎక్కినట్లు వెల్లడించారు. బెజవాడకు చెందిన 39, ఏలూరు–2, రాజమండ్రి–26, తాడేపల్లిగూడెం–1 రైలు ఎక్కిట్లు తెలిసింది.ఒడిశా బాలాసోర్ వద్ద ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఘటనపై మంత్రి కేటీఆర్ స్పందించారు. రైలు ఢీకొని 280 మంది ప్రయాణికుల మృతి, అనేక మంది గాయపడిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన ప్రయాణీకుల కుటుంబాలకు, బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన పరికరాలకు ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇది నిజంగా ఎన్నడూ జరగకూడని విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బాలాసోర్ రైలు ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద స్థలంలో పరిస్థితులను పర్యవేక్షించారు. మృతుల్లో ఎక్కువగా బెంగాల్ ప్రజలే ఉన్నట్లు అంచనా.ఒడిశా బాలాసోర్ వద్ద ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఘటన.. పెను విషాదానికి కారణమైంది. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించనుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో.. రైలు ప్రమాదం, సహాయక చర్యలపై ఈ సమావేశంలో సమీక్ష జరగనుంది. ఒక ప్యాసింజర్ రైలు.. అప్పటికే బోల్తా పడిన మరో రైలును ఢీ కొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు అధికారులు.ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బాలాసోర్ రైలు ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ఆయన అక్కడి అధికారులతో ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైలు ప్రమాదంపై రైల్వే శాఖ ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. ప్రమాద స్థలాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పరిశీలించారు. ప్రమాద కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను ఆయన పర్యవేక్షించారు. "రైలు ప్రమాద ఘటన చాలా బాధాకరం.. సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.. దర్యాప్తు హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేశాం.. ప్రస్తుతం సహాయక చర్యల మీదే ఫోకస్ పెట్టాం.. విచారణ తర్వాతే ప్రమాదానికి కారణాలు చెప్పగలం." అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## అంతా హృదయ విదారకం

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగిన ప్రాంతంలో గుండె తరుక్కుపోయే దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ బోగీల కింద చిక్కుకుని నుజ్జునుజ్జయి కొందరు ప్రయాణికులు ప్రాణాలు విడిచారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. వందలమంది పాక్షికంగా గాయపడ్డారు. ఈ ప్రమాదాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షి టుటు విశ్వాల్ కీలక వివరాలను బీబీసీ వార్తా సంస్థతో పంచుకున్నారు. "మా ఇల్లు ప్రమాదస్థలికి దగ్గరిలోనే ఉంది. నేనే ఇంట్లో ఉండగా శబ్దం వచ్చింది. వచ్చి చూస్తే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు యాక్సిడెంట్ అయి ఉంది. అది గూడ్స్‌పైకి ఎక్కేసింది. చాలామంది గాయపడి.. చనిపోయి ఉండటం మేము గమనించాం. కొందర్ని మేం బయటకు తీయగలిగాం. అమ్మానాన్నలు ఇద్దరూ చనిపోవడంతో.. వారి పిల్లాడు కూడా ఏడ్చి ఏడ్చి చనిపోయాడు. చాలా మంది నీళ్లు కావాలని అడిగారు. తీవ్రంగా గాయపడిన కొందర్ని మేం దగ్గర్లోని పోస్టాఫీస్ వద్దకు తీసుకెళ్లగలిగాం. వాళ్లు మా కాళ్లపై పడి. మీరు దేవుడితో సమానం. మమల్ని కాపాడారు అని అన్నారు" అని టుటు విశ్వాల్ పేర్కొన్నారు.ఒడిషాలోని బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో ఇప్పటివరకు 261 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కోల్‌కతా–షాలీమార్ నుంచి చెన్నై వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు నుంచి హౌరా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పాయి. ఆగి ఉన్న గూడ్స్ రైలు ఈ ప్రమాద తీవ్రతను మరింత పెంచింది. ఈ ప్రమాదంలో రెండు ప్యాసింజర్ రైలు బోగీలు నుజ్జు నుజ్జయయ్యాయి. శుక్రవారం రాత్రి సుమారు ఏడు గంటలు ఏడున్నర గంటల మధ్య ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం ధాటికి కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన రెండు బోగీలు రైలు నుంచి విడిపోయి దాదాపు 50 మీటర్ల దూరంలో పడ్డాయంటే అర్థం చేసుకోవచ్చు ప్రమాదతీవ్రతను. ఈ తీవ్రతకు రైలు డోర్లు, కిటికీలన్నీ మూసుకుపోయాయి. దీంతో ఆ బోగిల్లో చిక్కుకున్నవారంతా బయటకు రాలేకపోయారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన మిగిలిన బోగీలు ఆగి ఉన్న గూడ్స్ రైలుపైకి ఎక్కాయి. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన జనరల్, స్లీపర్, ఏసీ టూ టియర్, త్రీ టియర్ కోచ్‌లు సహా మొత్తం 13 బోగీలు పట్టాలు తప్పాయని అధికారులు తెలిపారు. బెంగళూరు–హౌరా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగు బోగీలు కూడా పట్టాలు తప్పాయి.ఏ రైలు ఏ రైలును ఢీకొట్టిందనే విషయంలో రైల్వే అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. అంతా నిమిషాల వ్యవధిలోనే జరగడంతో సహాయక చర్యలకే అధికారులు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఎటు చూసినా మృతదేహాలు, సామాన్లుచెల్లాచెదురుగా కనిపిస్తున్నాయి. వందల సంఖ్యలో మృతదేహాలు ఒక చోటే పేర్చడం ఆ దృశ్యాలు చూసేందుకు భయంగొల్పుతున్నాయి. ఒడిషా, బెంగాల్‌కు చెందిన రెస్క్యూ టీమ్స్ సిబ్బంది దాదాపు రెండు వేల మంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# దేశమంతా తెలంగాణ అభివృద్ధిపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడమే తెలంగాణ మోడల్. ప్రతీ రైతుకు రైతు బీమా, ప్రతీ ఎకరాకు నీళ్లు అందించడమే తెలంగాణ మోడల్ అని చెప్పారు. ఆదే తెలంగాణ మోడల్ దేశమంతా విస్తరిస్తుంది" అని కల్వకుంట్ల వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు సింహాల్లై కొట్లాడి రాష్ట్రం తెచ్చుకున్నామని, మొత్తం దేశ రాజకీయ వ్యవస్థ మెడ వంచి రాష్ట్రాన్ని సాధించుకున్నామని స్పష్టం చేశారు. దేశంలో సైనికుల గురించి గొప్పగా మాట్లాడుకుంటామని, ఎండకు వానకు బెదరకుండా దేశానికి రక్షణగా సైనికులు కాపలా ఉంటారని, అదే తరహాలో రైతులు పోలంలో పనిచేస్తూ చెమటచుక్క చిందిస్తారు కాబట్టి ప్రతీ ఒక్కరు కడుపు నిండా అన్నం తినగలుగుతున్నామని అన్నారు. అన్నదాతలకు శిరస్సు వంచి కవిత నమస్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పురుగుల మందు తాగి రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చూసి ఏడ్చామని, అనేక కష్టాలు చేశామని, అవన్నీ మరచిపోలేమని వివరించారు. అప్పట్లో రైతులు ఎన్ని కష్టాలు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రైతుల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని గుర్తు చేశారు. మందు బస్తాలు కావాలంటూ మూడు నాలుగు రోజుల పాటు ఎదురుచూపులు, పోలీసుల లాఠీచార్జిలు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే అడితే నాథుడు లేకుండేనని, వందల కోట్లు లూటీ చేసి పారిపోతే వాళ్లను కాపాడే నాయకులే ఉన్నారు తప్పా రైతుల పక్షాన ఆ నాయకులు నిలబడలేదని స్పష్టం చేశారు. ఇవాళ తెలంగాణలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ పెట్టి జైళ్లకు పంపించి రైతులను కాపాడుకుంటున్నామని తెలియజేశారు. అది కేవలం తెలంగాణలోనే జరుగుతుందన్నారు. రైతులంటే గౌరవంతో సీఎం కేసీఆర్ పట్టుదలతో పనిచేస్తున్నారని తెలిపారు. వరిసాగులో గతంలో 15 వ స్థానంలో ఉండే తెలంగాణ ఇప్పుడు రెండో స్థానానికి చేరుకుందని తెలిపారు. పంజాబ్‌ను కూడా దాటేసి మొదటి స్థానానికి చేరుకుంటామన్న విశ్వాసం ఉందని అన్నారు.

### ఎల్లారెడ్డి నియోజకవర్గానికి కాళేశ్వరం నీళ్లు

పంట పండించడానికి విత్తనాలు ఉంటే సరిపోదని, సాగునీరు, విద్యుత్తు, పంట కొనే వ్యవస్థ వంటి అనేక సౌకర్యాలు ఉండాలని, కాబట్టి ఈ ప్రతీ అంశం గురించి సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారని వివరించారు. ఒక్క ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనే మిషన్ కాకతీయలో భాగంగా 432 చెరువులను బాగు చేసుకున్నామని, దాంతో భూగర్భజలాలు 16 అడగుల పైకి పెరిగాయని గుర్తు చేశారు. 2014లో 3 లక్షల క్వింటాళ్ల ధాన్యం పండితే ఇప్పుడు 5 లక్షల క్వింటాళ్లకు పెరిగిందని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఇది సాధించడానికి ఎంతో శ్రమ చేశామని, ఆలోచన చేశామని, ఆలోచనలను ఆచరణలో పెట్టామని, అందుకే మార్పు వచ్చిందని అన్నారు. చెరువుల మరమ్మత్తుతో పాటు చెక్ డ్యామ్‌లను పెద్ద సంఖ్యలో నిర్మించుకున్నామని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రూ. 60 కోట్ల వ్యయంతో 22 చెక్ డ్యాములను నిర్మించామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 22తో ఈ ప్రాంతానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 850 కోట్లు మంజూరు చేసిందని, త్వరలో కాలువల పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాక ముందు కేవలం 9 సబ్ స్టేషన్లు మాత్రమే ఉండేవని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు రూ. 181 కోట్లతో మరో 10 సబ్ స్టేషన్లు నిర్మించామని గుర్తు చేశారు.

# హైదరాబాద్‌లో భిన్న వాతావరణం..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదవుతుంది. గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా ఉంది.శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం కారణంగా పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల సహా శుక్రవారం మూసివేశారు. ఎండ వేడికి జడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది.నగరంలో ఖైరతాబాద్, సెరిలింగంపల్లి, గచ్చిబౌలి పరిధిలోని ప్రాంతాల్లో గరిష్టంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, ఆ తర్వాత చార్మినార్, రామచంద్రపురం (బీహెచ్‌ఈఎల్ ఏరియా)లలో గరిష్ట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీల సెల్సియస్ నుంచి 41.6 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధిక స్తాయిలో నమోదవుతున్నాయి. నల్గొండలో గరిష్టంగా 46.8 డిగ్రీల సెల్సియస్, ఖమ్మంలో 46.6 డిగ్రీల సెల్సియస్, పెద్దపల్లిలో 46.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ నుంచి 46 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా నమోదయ్యాయి. కొద్ది రోజుల పాటు తెలంగాణలో విపరీతమైన వేడి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. మరోవైపు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యి జూన్ 14 వరకు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు.

## 60 వరకు ఏపీ మృతులు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ప్రయాణికుల సంఖ్య 178. అయితే ఇందులో ఫస్ట్ క్లాస్ ఏసీలో తొమ్మిది మంది, సెకండ్ క్లాస్ ఏసీలో 17 మంది, థర్డ్ ఏసీలో 114 మంది, స్లీపర్ క్లాస్ లో 38 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ఫస్ట్ క్లాస్ AC – 9
సెకండ్ క్లాస్ AC – 17
థర్డ్ క్లాస్ AC– 114
స్లీపర్ క్లాస్‌లో: 38

### రాజమండ్రికి చెందిన 21 మంది సేఫ్.. మరో ముగ్గురి కోసం గాలింపు

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్ లో శుక్రవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటనలో షాలిమార్–చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్ ప్రెస్ కూడా ప్రమాదానికి గురైంది. అయితే ఈ ఎక్స్ ప్రెస్‌కు చెందిన 15 బోగీలు బోల్తా పడ్డాయి. ఈ రైలులో రాజమండ్రికి వచ్చేందుకు 24 మంది ప్రయాణికులు రైలు ఎక్కినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అందులో 21 మంది సురక్షితంగా ఉన్నారని.. మరో ముగ్గురి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. ఆ రైలులో రాజమహేంద్రవరానికి చెందిన ప్రయాణికులు ఎవరైనా ఉంటే.. వారి బంధువులు స్థానిక రైల్వే స్టేషన్ లోని హెల్ప్ లైన్ నంబర్లు 08832420541, 08832420543కు సంప్రదించాలని రైల్వే అధికారులు చెబుతున్నారు. మరోవైపు రైలు ప్రమాదం కారణంగా పలు రైళ్లు రద్దు కాగా.. మరికొన్ని రైళ్లను అధికారులు దారి మళ్లించారు. దీంతో రాజమహేంద్రవరం స్టేషన్ కు వచ్చిన ప్రయాణికులతో రైల్వే స్టేషన్ అంతా రద్దీగా మారింది. చాలా మంది రైళ్ల కోసం అక్కడే వేచి చూస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రమాదంపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్... ఓ బృందాన్ని ప్రమాద ఘటన ప్రాంతానికి పంపించారు.

# మంత్రి మల్లారెడ్డికి చిత్తశుద్ధి లేదంటున్న బిజెపి నాయకులు

**శిలాఫలకాలు శిథిలం అవుతున్నాయన్న బిజెపి**

**అభివృద్ధికి నోచుకోని చెరువులు**

**అలుగునీరు వెళ్లే మార్గంలో నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం**

**అభివృద్ధి పేరుతో నిధుల దోపిడీ జరుగుతుందని ధ్వజం**


**చెరువుల ప్రాంతాలు కబ్జాకు గురవుతున్నాయని ఆగ్రహం**

**చెరువుల అభివృద్ధి విషయంలో ఉద్యమిస్తామని హెచ్చరిక**

**మంత్రి మల్లారెడ్డి తీరుపట్ల అసంతృప్తి**



మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) జూన్ 3 : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం చెరువుతో సహా దాదాపు నాలుగు చెరువులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక పోవడం అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని జవహర్ నగర్ బిజెపి పార్టీ అధ్యక్షులు రంగుల శంకర్ నేత అన్నారు ఒకవైపు మిషన్ కాకతీయ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ చెరువుల పరిరక్షణ పేరుతో వేల కోట్ల ఖర్చు చేస్తున్నామంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మిషన్ భగీరథ చెన్నాపురం చెరువుకు వర్తించదా అని నిలదీశారు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని చెన్నాపురం చెరువు ముంపు ప్రాంతం కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని సరైన మరమ్మతులు లేక చెరువు కట్టపై చాలా వరకు పెద్ద పెద్ద గొయ్యిలు ఏర్పడి ప్రమాదకరంగా మారితే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో సార్లు కంప్లైంట్ చేసినా ఏదో తూతూ మంత్రంగా చెరువు కట్టకు మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు జవహర్ నగర్ లోని చెరువు కట్టలు ప్రస్తుతం మందుబాబులకు, గంజాయి, పేకాట రాయుళ్లకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారి సామాన్య ప్రజలు అటువైపు వెళ్లాలంటే భయానక వాతావరణం నెలకొందని గత సంవత్సరం వర్షాకాలంలో చెరువు నిండి పోయి అలుగు దుంకిన నీటికి సరైన నాలా వ్యవస్థ లేకపోవడం వల్ల ఉధృతమైన వరద ధాటికి చెన్నపూర్ దగ్గర జవహర్ నగర్ ప్రధాన రోడ్డు మార్గం కొట్టుకు పోవడం జరిగిందనీ వివరించారు పాలకమండలి అధికార వ్యవస్థ కేవలం తూతూమంత్రంగా పనులు చేస్తున్నారు తప్ప దీని శాశ్వత పరిష్కారానికి పూనుకోవడం లేదని చెరువు నుండి బయటకు వచ్చే నీళ్లకు సరైన నాలా మార్గం లేక అలుగుకు అతి సమీపంలోనే అడ్డుగా సబ్ స్టేషన్ కాంపౌండ్ వాల్ ఉండడం వల్ల చేరువు నుండి వచ్చే నీళ్లు మెయిన్ రోడ్ పైనుండి వెళ్లి రోడ్ మరియు పక్కన ఉన్న పంట పొలాలు పాడైయ్యాయి సంతోష్ నగర్ చివర ఉన్న సుభద్రమ్మ కాలనీ, పాపయ్య నగర్ కాలనీలతో పాటు పలు కాలనీలు పూర్తిగా ముంపుకు గురి కావడం జరుగుతుందని గతంలో కూడా సదరు కాలనీలు ముంపునకు గురై రోజుల తరబడి ప్రజలు తీవ్ర నష్టానికి గురైంది వాస్తవం కాదా ఇలాంటి పరిస్థితి మునుముందు జరగకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం మున్సిపాలిటీ అధికారులు పాలకమండలి సభ్యులతో పాటు మంత్రి మల్లారెడ్డి పై లేదా అని నిలదీశారు గత సంవత్సరం కూడా జవహర్ నగర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేవలం కంటితుడుపు చర్యలతో సరిపెట్టారనీ ఆరోపించారు వచ్చే వర్షాకాలం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇంతవరకు కళ్ళు తెరిచిన పాపాన పోలేదనీ ఇప్పటి వరకూ చెరువు అలుగు నీళ్లకు ఎలాంటి ప్రణాళిక చేయలేదు కానీ చెరువు అలుగునీరు వెళ్లే స్థలంలో ఆగమేఘాల మీద నాన్ వెజ్ మార్కెట్ మాత్రం నిర్మిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు జవహర్ నగర్ అనేది పేరుకే కార్పొరేషన్ ప్రాంతంలో అభివృద్ధి అనేది ఒక మాయ అని అభివృద్ధి పేరుతో నిధుల దోపిడీ జరుగుతుందని ఆరోపించారు జవహర్ నగర్ ప్రజలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు నేడు దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు ఈకార్యక్రమంలో జవహర్ నగర్ లోని బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు మరాఠి బాబు, కమల్, రామ్ నాయక్, ముత్యం సుజాత, మంచన శ్రావణ్ కుమార్ పటేల్, వీర్ల బుజ్జి, బొమ్మ యాదగిరి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఇలయ్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల నడుమ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు
## నిర్వహించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు :రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అంతేకాక పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలో ఉన్న గురుకుల వసతి గృహంలో విద్యార్థినుల మధ్య మంత్రి హరీష్ జన్మదినం సందర్భంగా నీలం మధు ముదిరాజ్ కేక్ కోసి సంబరాలు నిర్వహించారు. మంత్రి హరీష్ రావు ప్రభుత్వంలో ఏ శాఖ అప్పచెప్పినా సమర్థవంతంగా పనిచేస్తూ ఆ శాఖల కే వన్నెతెస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ తీసుకున్న తర్వాత రాష్ట్రంలో ప్రజలందరికీ వైద్య సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని కంటి వెలుగు నుండి ఎక్స్రే ఇతర సౌకర్యాలు కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక శాఖ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అంటే అది ఒక్క హరీష్ రావు కే దక్కిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరింత పురోగతికి వచ్చేందుకు ఇలాంటి మంత్రి సేవలు ఎంతో అవసరమని తెలిపారు,. ఈ కార్యక్రమంలో కవిత , వార్డు సభ్యులు దుర్గయ్య,మురళీ,వెంకటేశ్, రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినిలు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదం దురదృష్టకరం
### మృతులకు సంతాపం తెలిపిన బీజేపీ నాయకులు



కూకట్ పల్లి: ఒడిస్సా జరిగిన రైలు ప్రమాదం దుర దృష్టకర మని ప్రమాదంలో ప్రయాణికులు మరణించడంపై బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.

విచారం వ్యక్తం చేస్తూ శనివారం సంతాపం తెలియజేశారు. బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మరియు గూడ్స్ రైలు శుక్రవారం జరిగిన ప్రమాదంలో కనీసం 233 మంది మరణించారని, అంతేకాకుండా దాదాపు 900 మంది గాయ పడ్డారన్న నేపథ్యంలో కేంద్రంలోని తమ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ తన కార్యక్రమాలన్నింటినీ వాయిదా వేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు అధికార భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఒక ట్వీట్‌లో తెలిపినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జిపి నడ్డా పిలుపుమేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై 4వ రోజు ఇంటి ఇంటికి బిజెపి భరోసా యాత్రను నేడు నిర్వహించకుండా రేపటికి వాయిదా వేసుకున్నామని తెలిపారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని జిల్లా పార్టీ కార్యాలయం అటల్ జీ భవన్ నందు జరిగిన సంతాప కార్యక్రమంలో పాల్గొని రైలు దుర్ఘటనలో మరణించిన ప్రజలకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్కనపల్లి సూర్యరావు,రాష్ట్ర మరియు జిల్లా పదాధికారులతో డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చివరి మడి వరకు నీరందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

**తెలంగాణలో రైతే రాజు**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు మండలంలో పండుగ**
**వాతావరణం లో రైతు దినోత్సవ వేడుకలు**

**ఆకట్టుకున్న ఎడ్ల బండి, ట్రాక్టర్ల ర్యాలీలు**



పటాన్ చెరు: రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరు మండల పరిధిలోని పెద్ద కంజర్ల, నందిగామ, లకడారం గ్రామాల పరిధిలోని రైతు వేదికల వద్ద నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల రైతులు నిర్వహించిన ర్యాలీలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సమైక్య పాలకుల వివక్ష, నిర్లక్ష్యం మూలంగా తెలంగాణ వ్యవసాయ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనైందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చారని అన్నారు. ప్రధానంగా రైతుబంధు, రైతు బీమా పథకాలు అన్నదాతకు ఆత్మబంధువుగా నిలిచాయని అన్నారు. పంట పెట్టుబడి సమయంలో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించకుండా ఎకరాకు పదివేల రూపాయల పెట్టుబడి సహాయం రైతన్నకు పెద్ద ఊరట ఇచ్చిందని అన్నారు. గుంట భూమి ఉన్న రైతు మరణిస్తే పెద్దకర్మ అయ్యే లోపు 5 లక్షల రూపాయల బీమా సొమ్ము అందించడం మూలంగా రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలుస్తోందని అన్నారు.

ఆరుగాలం కష్టించి పండించిన పంటకు దేశంలోనే మెరుగైన మద్దతు ధర అందించడంతోపాటు, విరివిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందించడం మూలంగా రైతన్న ఆర్థిక స్వావలంబన సాధించారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను అభివృద్ధి చేయడం మూలంగా ఎండాకాలంలోనూ చెరువుల అలుగులు పొంగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రైతులు రెండు పంటలు సమృద్ధిగా పండించుకునే అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రతి ఏటా అంచనాలకు మించి పంటలు ఉత్పత్తి కావడంతోపాటు, దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించిందని అన్నారు.

రైతన్నకు పెద్ద కొడుకు వలె పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు యావత్తు రైతాంగం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, సిఐలు వేణుగోపాల్ రెడ్డి, వినాయక్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్, దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)ల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో కలిసి రైతులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు మిద్దెల బాల్ రెడ్డి, గరిష నరేందర్ రాజు, అధికారులు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్

ఉప్పల్: జూన్:3(వాయిస్ టు డే న్యూస్):- రామంతాపూర్ శ్రీ రామాకాలనీలో శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. శనివారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తావీడబోయిన గిరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.


కార్యక్రమంలో కేశవ రెడ్డి ,వెంకటేష్ ,విష్ణు మూర్తి ,ఆకారపు అరుణ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సంధ్య రాణి ,సందీప్ ,భాస్కర్ ,హరీష్ రెడ్డి ,శ్రీనివాస్ ,చంద్రయ్య ,పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

ఉప్పల్: జూన్:3 (వాయిస్ టు డే న్యూస్): చిల్కానగర్ డివిజన్ న్యూ ప్రశాంత్ నగర్ బస్తి లో ఓఅర్అర్ ఫేస్ 2 మంచినీటి పైపులైను పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి సదుపాయాన్ని ఒఆర్ఆర్ ఫేస్ టు పైప్ లైన్ పనుల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ మరియు కేటీఆర్ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందేలా గొప్ప సంకల్పంతో అందులోని భాగమైన ఓఆర్ఆర్ ఫేస్ 2 ద్వారా చిలుకానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో పొల్యూషన్ మరియు లో ప్రెషర్ ఉన్న ప్రాంతాలన్నిటిని గుర్తించి కొత్త పైపులైన్ వేయడం జరుగుతుందని కార్పొరేటర్ అన్నారు పైప్ లైన్ లో వేసేటప్పుడు లీకేజీ లేకుండా చూడాలని, ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాతే గుంతలు పూడ్చి రోడ్లు వేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,బస్తివాసులు, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, కాంట్రాక్టర్ రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్ పల్లి: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకర మైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు హామీ ఇచ్చారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 4 జూన్ 2023




## సకాలంలో ఎరువులు, విత్తనాలు, ప్రాజెక్టుల పూర్తితో పుష్కలంగా సాగు నీరు

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్


కోదాడ:: జూన్3 (వాయిస్ టుడే): రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగానిలుస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం మునగాల మండలం నెలమర్రి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....... దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బందు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన దాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయం దండగా అన్న నానుడిని నేడు పండుగ చెసిన రైతు బంధావుడు సీఎం కేసీఆర్ ని పేర్కొన్నారు. నా తెలంగాణ కోటి రత్నాల వీన అన్న మాటలను నిజం చేస్తూ నేడు రాష్ట్రంలో 2కోట్ల ఎకరాలను సాగులోకి తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కిషోర్ కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, ఏడీఏ వాసు ,మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, టిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్ లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రామ్ రెడ్డి, సర్పంచ్ సోములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు నర్ర వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగయ్య యాదవ్, కృష్ణమాచారి, నాగిరెడ్డి, ,రైతులు, తాసిల్దార్ జవహర్లాల్, డిఎల్పిఓ శ్రీరాములు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా రైలు ప్రమాదం అత్యంత బాధాకరం

**మృతుల కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి**

**చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఇవ్వాలి**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడి పల్లి రాజు**



ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత బాధాకరమని రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణికుల కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని అలాగే మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడి పల్లి రాజు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

**మృతులకు సంతాపం ప్రకటించారు.**

ఈ సందర్భంగా పైడి పల్లి రాజు మాట్లాడుతూ కోల్ కత్తా లోని షాలిమార్ స్టేషన్ నుంచి తమిళనాడు లోని చెన్నైకి వెళ్లే కోరమండల్ ఎక్స్ ప్రెస్ శుక్రవారం ఘోర ప్రమాదానికి గురవడం వందల మంది చనిపోవడం వేలాదిమంది క్షత గాత్రులు కావడం అత్యంత బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ వేగం వేగం అంటూ వేగాన్ని పెంచే రైలు తీస్తున్నామంటూ ప్రకటనలు చేస్తున్నాడు నేడు జరిగిన రైలు ప్రమాదం అత్యంత వేగం వల్ల జరిగిందని తెలుస్తున్నందున రైళ్ల వేగాన్ని తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హడావుడిగా సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేయడం క్షతగాత్రులను హాస్పటల్ వద్ద పరామర్శించడం చనిపోయిన మృతదేహాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించడం సాధారణంగా మారుతుందే తప్ప ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవడంలో లోపం కనబడుతుందని ఆయన అన్నారు. రైలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వివిధ రాష్ట్ర లకు చెందిన వందలాదిమందికి పైగా మృతి చెందినట్లు వార్తలు బాధ కలిగిస్తున్నాయని చనిపోయిన మృతులకు సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి రైలు ప్రమాదాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పైడి పల్లి రాజు సూచించారు.



## పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదినం

పెద్దపల్లి: జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి, అనంతరం జిల్లా ప్రభుత్వ దవాఖానలోని బ్లడ్ బ్యాంక్ లో కెసిఆర్ సేవా దళం నాయకులు రక్త దాన శిబిరం నిర్వహించి రక్త దానం చేశారు.

ఈ సందర్భంగా కెసిఆర్ సేవా దళం నాయకులు మాట్లాడుతూ, బొద్దుల లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మాట్లాడి, బొద్దుల లక్ష్మణ్ మున్ముందు ప్రజలకు మరెన్నో సేవలను అందించడానికి ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. బొద్దుల లక్ష్మణ్ ఆయురారోగ్య, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్ద ఎత్తున కెసిఆర్ సేవా దళం నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి నియోజకవర్గంలో వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**నర్సయ్య పల్లెలో రైతు దినోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ఉత్తమ రైతులను సన్మానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**




జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 03,23)వాయిస్ టుడే : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రెండవ రోజు రైతు దినోత్సవం లో భాగంగా ధర్మపురి పట్టణంలో నంది చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రైతులతో కలిసి ఎడ్ల బండ్ల తో ర్యాలీలో పాల్గొని ధర్మపురి మండలం నర్సయ్య పల్లెలోని రైతు వేదికలో జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

వ్యవసాయ రంగానికి నేడు తెలంగాణ దేశానికి దిశానిర్దేశనం చేస్తున్నదని, తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాలలోనూ అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారు.రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటలు విద్యుత్ సరఫరా, పంట పెట్టుబడి కోసం ఎకరానికి 10 వేల ఆర్థిక సాయం ఇస్తున్నది కెసిఆర్ ప్రభుత్వం.ప్రతి ఎకరాకు సాగు నీరు, బీడు భూములు మొత్తం మాగాణి చేయాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకా దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ గా తెలంగాణ అభివృద్ధి సాధించిందని, తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటు, వారి అభివృద్ధికి చేయూత అందిస్తుందని మంత్రి అన్నారు.ఒకప్పుడు సంక్షోభంలో కూరుకొని అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించడంలోనూ, నిరాశ, నిస్ప్రుహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలోనూ ప్రభుత్వం పూర్తిగా సఫలికృతమైంది.నాడు కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సుజల, సుఫల, సస్యశ్యామల

అవుతుంది, రాష్ట్రంలోని కర్షక సోదరులు అంతా కేసీఆర్ ను రైతు బాంధవుడిగా కొలుస్తున్నారని, నిండు హృదయంతో ఆశీర్వదిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు మాత్రమే ఖర్చు

ఖర్చు చేసేవారని, కాని రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం 20 రేట్లు నిధులు అధికంగా ఖర్చు చేస్తుందని, అలాగే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల తరపున 12 వందల కోట్లు విధ్యుత్ సంస్థలకు చెల్లించి ఉచిత కరెంట్ అందిస్తున్నారు..ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతులకు మంత్రి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పీటీసీ బత్తిని అరుణ, వ్యవసాయ శాఖా అధికారులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారిని కౌన్సెలింగ్ ట్రాఫిక్ పోలీసులు

పెద్దపెల్లి జిల్లా: రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్ ఆధ్వర్యంలో కొంతకాలం క్రితము డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారిని ఈరోజు కోర్టుకు హాజరు పరుస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది ఇందులో భాగంగా వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మద్యం సేవించి వాహనాలు నడిపిన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక మీ కుటుంబ సభ్యులను మీరు దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించకుండా వాహనాలు నడపరాలని అలాగే ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన పత్రములు కలిగి ఉండాలని, కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని రోడ్డుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తూ సూచనలు చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ బాయ్ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ బుర్ర శ్రీనివాసులు. కీర్తి. వెంకటేష్ పాల్గొన్నారు.



## ఇద్దరు మావోయిస్టు కొరియర్ల అరెస్టు

ములుగు: జిల్లా కేంద్రంలో ఎస్పీ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీతో సంబంధం కలిగిన వ్యక్తులు వెంకటాపురం(నూగూరు) మండలం చెలిమలలో పేలుడు పదార్థాలను అమర్చుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పేరూరు ఎస్సై సిబ్బందితో అక్కడికి వెళ్లారు.పోలీసులను చూసిన మావోయిస్టు కొరియర్లు తప్పించుకునే ప్రయత్నించగా, వారిలో ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం పూజారి కాంకేర్ గ్రామం ఊసూరు బ్లాక్‌కు చెందిన మడిని దేవ దేవయ్య, కిక్కిడి హు అలియాస్ రా అలియాస్ ఊరడు అలియాస్ మండకం ఉన్నారు. వీరిద్దరు పోలీస్‌లను హతమార్చాలనే ఉద్దేశంతో పేలుడు పదార్థాలను అమర్చారన్నారు. వీరి నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమావేశంలో ఓఎస్డీ అశోక్‌కుమార్, సీపీఎస్ సీఐ శివప్రసాద్, వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు, పేరూరు హరీశ్ పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రజలకు పోస్టు ఆఫీసు వారి శుభవార్త..!

గోదావరిఖని (వాయిస్ టుడే): గోదావరిఖని పోస్టు ఆఫీసు నందు ఆధార్ కార్డు కొత్తగా తీసుకోవడానికి మరియు ఫోటో, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, అడ్రసు మార్చుకోడానికి మరియు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోడానికి ఎలాంటి అదనపు రుసుము లేకుండా ప్రతి రోజూ ఉదయం 9 నుండి సాయంత్రం 6 వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ అవకాశాన్ని గోదావరిఖని పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఉపయోగించుకోగలరు..

**పసునూరి ప్రభాకర్ , సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్**

**పెద్దపల్లి డివిజన్**



# రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**

**మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ**

**ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి**




రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే): మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అని ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి కొనియాడారు. రైతు వేదికలో తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశానికి ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన కొనియాడారు, మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎప్పుడూ ప్రజలు అండ దండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాయం దండగా అన్న వ్యవసాయాన్ని సాధించి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా చేశారన్నారు, రైతులకు రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, 24 గంటల కరెంటు, మలకపేట రిజర్వాయర్ నీటి, భూగర్భ జలాలను పెంచడం కోసం ఎగువ మానేరు నుంచి దిగివ మానేరువరకు చెక్ డ్యాముల నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు, చెరువుల నిర్మాణాలు, రుణమాఫీ, మరెన్నో పథకాలను అమలు చేస్తున్న రైతుపక్షపాతి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని స్వాగతించాలన్నారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం చేపట్టి అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించే డిజీయో సౌండ్ సిస్టం పాటలతో ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు సమావేశంకు ముందు భారీ ఊరేగింపు తీశారు. ఊరేగింపు లో మద్దుల శ్రీపాల్ రెడ్డి సబ్సిడీ ట్రాక్టర్ కు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్లేక్సి కట్టారు అట్టి ట్రాక్టర్ ను సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి డ్రైవింగ్ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చిరంజీవి, వ్యవసాయ శాఖ అధికారి భూంరెడ్డి, కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్ సంపూర్ణ, ఎంపీటీసీ సభ్యురాలు ఎలగందుల అనసూయ, కార్యదర్శి దేవరాజు, రైతుబంధు గ్రామ శాఖ అధ్యక్షులు నేవూరి జగన్ రెడ్డి, డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి నారాయణపురం గ్రామ శాఖ రైతుబంధు అధ్యక్షులు మోతే నరసింహారెడ్డి, వేదిక ను అలంకరించారు.

ఈ సందర్భంగా రైతులు మద్దుల ఎల్లారెడ్డి సద్ది చంద్రారెడ్డి, బాయికాడి రాజయ్య, జంగ బుచ్చి రెడ్డి, గుడి విఠల్ రెడ్డి, గోంగూరి గోపాల్ రెడ్డి, లను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేట బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, రైతు బంధు సభ్యులు మద్దుల శ్రీపాల్ రెడ్డి, మీసం రాజం, గంట బాలా గౌడ్, ముత్యాల లింగారెడ్డి, కొత్త పల్లి నర్సింలు, ఎలగందుల నర్సింలు నేవూరి నీవు జీవన్ రెడ్డి, హాసన్ బాబు, మెండె శ్రీనివాస్ యాదవ్, పందిర్ల పర్శరాములు గౌడ్, సద్ది మద్దుల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు వంగ బాల్ రెడ్డి, గన్న మల్లారెడ్డి, ఉదయ్, సాదు పద్మారెడ్డి లింగారెడ్డి, మెగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడి స్థలం కబ్జాకు యత్నం.. అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

రఘునాథపల్లి,జూన్ 03, (వాయిస్ టుడే): రఘునాథపల్లి బస్టాండ్ సమీపంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నది. ఇట్టి స్థలాన్ని కబ్జా కోరులు కాజేయటానికి యత్నిస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.వివరాల్లోకి వెళితే లింగాల వెంకటరంగారెడ్డి కి అనేక ఎకరాల భూమి వివిధ గ్రామాలలో కలదు. అలాగే రఘునాథపల్లి లో కూడా బస్టాండ్ సమీపంలో 316 సర్వే నెంబర్ లో 16 గంటల భూమి కలదు. ఈ భూమిని ప్రజా అవసరాల నిమిత్తం వారు గ్రామానికి దానం చేశారు ఆ భూమిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం మరియు బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. మిగతా కాళీ స్థలంలో ఎల్లమ్మ గుడి చుట్టూ జీవనోపాధి కొరకు నిరుపేదలు చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్నారు వారు కూడా కొంతమేర శిస్తూ గుడి కమిటీ కి చెల్లిస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారి వెడల్పుల్లో భాగంగా స్థల సేకరణలో బాధితులకు నష్టపరిహారం అందజేశారు. ఈ భూమికి సంబంధించిన నష్టపరిహారం కూడా సుమారు 38 లక్షల రూపాయలు శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు ముత్యాలమ్మ గుడి సొసైటీ పేరు మీద డిపాజిట్ అయినవి. కావున ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ భూమి రేణుక ఎల్లమ్మ మరియు ముత్యాలమ్మ గుడి సొసైటీ స్థలంగా పరిగణించబడింది. రోడ్డు వెడల్పులో గుడిని తొలగించి సెట్ బ్యాక్ అయి వచ్చిన పరిహారంతో నూతన గుడి నిర్మాణాన్ని కమిటీ చేపట్టింది.ఇటీవల గ్రామదేవతల పండుగల సందర్భంగా



గుడి ఆవరణలో గల చిరు వ్యాపారులను పండుగలు జరిగే వరకు ఖాళీ చేయించారు. అనంతరం కమిటీ నిర్ణయం మేరకు మరల వారు నెలకు ఒక్కొక్కరికి 2500 రూపాయలు చొప్పున కిరాయి చెల్లించుకుని తిరిగి యధా స్థానాలలో వ్యాపారం కొనసాగిస్తున్నారు.ఇట్టి రూపాయలను కూడా ధూప దీప నైవేద్యాలకు వాడుకునే విధంగా కమిటీ తీర్మానం చేసింది. కానీ కొందరు కబ్జా కోరులు ఇట్టి స్థలం అసలైన పట్టాదారులు మాకు పట్టా చేశారని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అట్టి స్థలంలో అక్రమ నిర్మాణానికి తెరలేపుతున్నారు. శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇట్టి స్థలంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. కబ్జా కోర్లు తమ ప్రయత్నాన్ని విరమించుకోకుంటే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని అఖిలపక్షం తరపున వారిని హెచ్చరించారు. అధికారులు కలగజేసుకుని కబ్జాకోరులు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, సిపిఎం నాయకులు, సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, ఎమ్మెస్పీ నాయకులు జేరిపోతుల సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కడారి ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను కంటికి రెప్పల కాపాడే ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం

వరంగల్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా ఎనుమాముల మార్కెట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి,శాసనసభ్యులు నన్నపునేని నరేందర్,ఆరూరి రమేష్,సీపీ ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని మాట్లాడుతూ రైతులకు రైతు బంధు,24గంటల కరెంట్,రైతు బీమా,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మూడు పంటలకు నీళ్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ,ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే నన్నపునేని అన్నారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుతూ రైతన్నలకు అండగా నిలబడి నేడు తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్నారు. ఎనమాముల మార్కెట్ లోకి వచ్చే రైతులు,హమాలి కార్మికుల సౌకర్యార్థం బస్తి దవాఖాన ఏర్పాటు కు కృషి చేస్తామని ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని కేసీఆర్ ది రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు



## ఘనంగా బద్దిపల్లి కమాన్పూరు కొత్తపల్లి రైతు వేదికలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

కరీంనగర్ మే 03(వాయిస్ టుడే )కొత్తపల్లి మండల పరిధిలోని బద్దిపల్లి కమాన్పూరు కొత్తపల్లి రైతు వేదికలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు బద్దిపల్లి రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవం సంబరాలలొ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుండి రైతు వేదిక వరకు ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు డబ్బు చప్పులతో ర్యాలీగా వెళ్లారు రైతు వేదిక చేరుకొని జాతీయ గీతం ఆలపించి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సమావేశానికి కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగునీరు అందించారని రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తో పాటు రైతుబంధు రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలను ఇస్తున్నారని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించారని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు గౌరవ మంత్రివర్యులు గంగుల కమలాకర్ గారు కాళేశ్వరం జలాలను మొట్టమొదటగా కొత్తపల్లి మండలానికి తీసుకొచ్చి మండలంలోని గ్రామాలను సస్యశ్యామలం చేశారని ఎంపీపీ తెలిపారు మండల వ్యవసాయ అధికారి రంజిత్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో వ్యవసాయ శాఖ చేసిన అభివృద్ధి పనులను వ్యవసాయ శాఖ అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు చెరువులు కుంటల అభివృద్ధి వలన సాగు విస్తీర్ణం బాగా పెరిగిందని వివరించారు సమావేశానంతరం ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల కరుణా రవీందర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఎస్ఐ ఎల్లా గౌడ్ సర్పంచులు రాచమల్ల మధు నాయని ప్రసాద్ కడారి శాంత శ్రీనివాస్ ఎంపిటిసిలు దావకముల మనోహర్ పండుగ గంగవ్వ నరసయ్య మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పురుషోత్తం శంకర్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్ కొత్తపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసా రపు శ్రీనివాస్ గౌడ్ ఇరిగేషన్ ఏఈ నవీన్ ఏ ఈ ఓ లలిత గ్రామ రైతు కోఆర్డినేటర్లు ఉప్పు తిరుపతి బంగారి లక్ష్మయ్య గోదల చంద్రయ్య గంగాధర లక్ష్మయ్య ఉప సర్పంచ్ మనోజ్ మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీనివాస్ మరియు అన్ని గ్రామాల రైతు సమితి సభ్యులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కమలాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 03,23)వాయిస్ టుడే :తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు నిరసనగా ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) సందర్శించి నల్ల కండువాలతో నిరసన తెలుపుతూ వడ్ల బస్తాలను మోసి హమాలీ పని చేశారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ గత నెల రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,శనివారం రోజున స్వయాన మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయం ఎదుటనే ఒక రైతు వడ్లను పోసి నిరసన తెలపడం జరిగిందని,మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే మంత్రి రైతు వేదికల వద్ద ఉత్సవాల నిర్వహిస్తున్నారని,రైతులకు ఎం చేశారని రైతు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి స్థానిక అధికారులకు ,జిల్లా కలెక్టర్ కి ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చి,నిరసన తెలియజేసినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు రాలేదని, ఇప్పటికైనా మంత్రి కొప్పుల ఈశ్వర్ కళ్ళు తెరిచి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించి త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని, మిల్లర్లను సైతం కట్టడి చేసి అధిక శాతం కటింగ్ పేరటం రైతులను దోచుకుంటున్న మిల్లర్ల పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల దినేష్,బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు ఎంపిటిసి కుంట సుధాకర్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్,ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందెని మొగిలి, మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్,పోచయ్య ,ప్రశాంత్ దూడ లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నిడుగుర్థిలో ప్రారంభమైన బడిబాట

మక్తల్ జూన్ 3 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మక్త నియోజకవర్గం ఉట్కూర్ మండలంలో రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం నిడుగుర్థి గ్రామంలో బడిబాట కార్యక్రమము విజయవంతంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో వచ్చిన ఆధునిక ఆహ్లాదకర మార్పుల గురించి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేసి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని చెప్పడం జరిగింది. అనుభవం లేని, పై పై హంగులు చూసి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపించి మోసపోవద్దు అని అన్ని అర్హతలు యోగ్యత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరడం జరిగింది. మొదటి రోజున 8మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సి ర్ పి భీమయ్య, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయండి

### జూన్ 3 నుండి 8 వరకు యాత్ర

### గోదావరి హారతి రాష్ట్ర కో-కన్వీనర్, రూట్ ఇన్చార్జ్ వెంకటరమణబి

జగిత్యాల(జూన్ 3,23)వాయిస్ టుడే ::గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుండి 8వ తేదీ వరకు గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలని గోదావరి హారతి రాష్ట్ర కో-కన్వీనర్, రాష్ట్ర రూట్ ఇన్చార్జ్ క్యాతం వెంకటరమణ కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం వెంకటరమణ మాట్లాడారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి ప్రారంభమై జూన్ 8 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకుంటుందని వెంకటరమణ తెలిపారు. బిజెపి జాతీయ నాయకులు గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ పి.మురళీధర్ రావు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. జల వనరుల పరిరక్షణ దిశలో ప్రజలను సమాయత్తం చేయడంతో పాటు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు. 6 రోజులపాటు సుమారు 800 కిలోమీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాలలోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కొండాపూర్ లో ప్రవేశించి ధర్మపురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని, అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. జూన్ 5న సాయంత్రం ధర్మపురి లోని గోదావరి నదీమ తల్లికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంపర్క్ కో కన్వీనర్ వేముల సంతోష్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షుడు తౌటు రామచంద్రం, కందుకూరి నారాయణ, నెల్లి చందు తదితరులు ఉన్నారు.

# నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా కరుణానిధి శతజయంతి

కరీంనగర్: మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ ముత్తువెల్ కరుణానిధి గారి శతజయంతి సందర్భంగా కరీంనగర్ లో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో సంఘ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రానికి కరుణానిధి గారు ఎంతో సేవలు చేశారని, ఈరోజు వారి కుమారుడు స్టాలిన్ గారు కూడ పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ఈ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని వారు అన్నారు.

కరుణానిధి గారు కూడ ద్రవిడ రాజకీయాలలో ఒక బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేస్తూనే వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించి వారిని ప్రజా ప్రతినిధులుగా ముందుకు తీసుకొచ్చిన చరిత్ర కరుణానిధి గారికి ఉంది. భారతదేశంలో ఒక వర్గం వారు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న సమయంలో ఎలాంటి రాజకీయ అండదండలు లేకుండా ద్రవిడ రాజకీయాలలో ముందుకు వచ్చి అనేక ఉద్యమాలు చేసి ఒక రాజకీయ పార్టీని స్థాపించి ఆ రాష్ట్రానికే అనేకసార్లు ముఖ్యమంత్రి అయినటువంటి చరిత్ర కరుణానిధి గారికి ఉంది. అంతకంటే ముందు వారు ఒక రచయితగా, అనేక సినిమాలకు కథలు అందించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను సభ్య సమాజానికి వివరిస్తూ అనేక పుస్తకాలు కూడా వారు రాయడం జరిగింది. ఇలా వారి జీవితమంతా పేదల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు వారు పని చేయడం జరిగింది. వారు తమిళనాడుకు ముఖ్యమంత్రి అయినప్పటికీ వారి మూలాలన్నీ కూడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నాయి ఒక తెలుగు కుటుంబంలో అది కూడ



ఒక పేద నాయీబ్రాహ్మణ కులంలో జన్మించిన వారు నాదస్వరం, సోన్నాయిలు వాయిస్తూ వారి కుటుంబం అంతా దేవాలయాలలో పనిచేయడం జరిగింది.

నేటికీ కూడ తెలుగు రాష్ట్రాల్లో నాయీబ్రాహ్మణులే భగవంతునికి మేలుకొలుపు కార్యక్రమం కానీ నిద్రపుచ్చేటువంటి కార్యక్రమం కానీ ఆలయాలలో నాయీబ్రాహ్మణులే ఆకార్యక్రమాలను చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తమిళనాడుకు వలస వెళ్లి ఆరాష్ట్రానికే ముఖ్యమంత్రి అయిన చరిత్ర కరుణానిధి గారికి దక్కింది. తెలంగాణలో కూడ నాయీబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్థల్లో కానీ చట్టసభల్లో కానీ ప్రవేశించడానికి తమ శక్తి మేరకు కృషి చేసే వారందరికీ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక మద్దతుగా ఉంటుంది. నాయీబ్రాహ్మణులు కూడ ఈ రాష్ట్రంలో అన్ని రకాలుగా ముందుకు రావలసిన అవసరం ఉంది. వారిని ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీలు కూడ నాయీబ్రాహ్మణులను రాజకీయంగా ప్రోత్సహించాలని కోరుతున్నాం. ఈ సమాజంలో పుట్టిన వారందరో ఇతర రాష్ట్రాలలో ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పనిచేస్తున్నారు. మన తెలుగు రాష్ట్రాలలోనే ఇప్పటివరకు చట్టసభ ల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశాలు రాలేదు ఇకనైనా నాయీబ్రాహ్మణులు కరుణానిధి , జన నాయక్ కర్పూరి ఠాకూర్ గార్లను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ముందుకు రావాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కళ్యాణకట్టల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల కిషన్, రాష్ట్ర నాయకులు గర్శకుర్తి రాజశేఖర్, జిల్లా నాయకులు గర్శకుర్తి విద్యాసాగర్, ఐక్యవేదిక జిల్లా యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూల మహేష్, జిల్లా నాయకులు కొత్వాల ఆంజనేయులు, యువజన నాయకుడు తూముల మణిసాయి, చిప్పబత్తిని సందీప్ పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా తూప్రాన్ స్వయంభు వీరాంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు

## హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు



మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్ : నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల అభిమాన పాత్రుడు , తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ నేత సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ కర్త వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా తూప్రాన్ స్వయంభు వీరాంజనేయ స్వామి మందిరం వద్ద పూజారి శలక ఆత్రేయ శర్మ ఆంజనేయ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ధైర్యాన్ని ఆరోగ్యాన్ని బలాన్ని ఇచ్చే ఆంజనేయస్వామి కలియుగ దైవమని కొనియాడుతూ ఆంజనేయస్వామి తన భక్తులకు ఆపదల్లో భక్తులను ఎలా కాపాడుకుంటాడో మంత్రి హరీష్ రావు తన నమ్ముకున్న నాయకులను , ప్రజలను , కార్యకర్తలను అలా ఆదుకుంటాడని అభినందిస్తూ, మంత్రి హరీష్ రావుకు భగవంతుని ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని , మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని, ఆపదలో ఉన్న వారికి ఆదుకునే వ్యక్తి అని అన్నా అనే ఆపన హస్త కోసం ఎదురుచూసే బాధితులకు తన తలుపులు ఆఫీస్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటాయని , నిరంతరం ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి మంత్రి హరీష్ రావు అని , మంత్రి హరీష్ రావు లాంటి నాయకుడు ఉండడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల పి ఎస్ సి చైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, , లక్ష్మీ బాయ్, సత్యనారాయణ గౌడ్ , నాయకులు రమణ గౌడ్, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది దాడికి నష్టపోయిన ఫుట్ పాత్ వ్యాపారులకు శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ సత్యం శ్రీరంగం ఆర్థిక సహాయం అందజేత



కూకట్ పల్లి: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్ లో ఫుట్ పాత్ వ్యాపారుల మీద మున్సిపల్ సిబ్బంది దాడికి దిగడాన్ని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చిన్న పేద కుటుంబాలు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వారి వారి కుటుంబాలతో పొట్ట చేతపట్టుకుని బతుకుతెరువు కోసం నగరంలో బ్రతకడానికి వచ్చారు. అలాంటి వాళ్లలో కొందరు వారికీ గత్యంతరం లేక నిరుపేద కుటుంబాలు ఫుట్ పాత్ మీద వ్యాపారం కొనసాగిస్తూ వారి కుటుంబాలని పోషించుకుంటున్నా రని, అలాంటి వారి మీద ఎమ్మెల్యే ప్రోత్సాహంతో మున్సిపల్ సిబ్బంది దాడికి దిగి వారికి సమయం కూడా ఇవ్వకుండా వారికీ నష్టం చేకూర్చడం తగదని అన్నారు. అదే విధంగా ఇలాంటి కుటుంబాలన్నింటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అండగా ఉంటామని తెలియచేశారు. ఈ కుటుంబాలకి తక్షణ సహాయంగా శ్రీరంగం ఫౌండేషన్ తరపున వారికి ఆర్థిక సహాయాన్ని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ సత్యం శ్రీరంగం అందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు క్రిష్ణారాజ్ పుత్, తూము వేణు, హరి, శ్రావణ్, జహంగీర్, గజానంద్ శేఖర్ తదితర పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: రాష్ట్ర దశాబ్ది ఉత్సోవాల్లో భాగంగా శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. డివిజన్ లో జరిగిన అభివృద్ధి పనులకు ముగ్ధులైన స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బంజారా డప్పులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో బాగంగా వినాయక్ నగర్ లో రూ. 88 లక్షల నిధులతో వీడీసీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సంద్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దశలవారీగా అభివృద్ధి చెందుతూ వచ్చిందని అన్నారు. గడిచిన 9 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో చాలా అభివృద్ధి జరిగిందని, గత ప్రభుత్వాల హయాంలో కరెంటు కోతలతో ఇబ్బంది పడిన రాష్ట్రం ఇప్పుడు మిగులు విద్యుత్ సాధిస్తుందన్నారు, ఆనాడు నీటి కొరత సమస్యను ఎదుర్కొన్న రాష్ట్రం ఇప్పుడు మిషన్ కాకతీయతో రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్ ఇస్తూ పంటల దిగుబడిని భారీగా పెంచిందని గర్వంగా చెప్పు కొచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం అన్ని విధాలా చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, బస్తి అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వగతం పలికారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, 5వ డివిజన్ కు చెందిన బాధితుడు శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్,సతీష్ కుమార్,చలపతి తదితరులు పాల్గొన్నారు.

- మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి)



## జగన్ గూడా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆదిల్ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్

మేడిపల్లి,జూన్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి):- మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండల్ జగన్ గూడ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులేనని ఆయన ప్రకటించారు. ఆదిల్ పుట్టినరోజు వేడుకల్లో బోడుప్పల్ ఆరవ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అజయ్ శనివారం పాల్గొని అదిల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని అదిల్ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అజయ్ యాదవ్ తో పాటు బన్నీ, సత్తిష్ ముదిరాజ్, ప్రవీణ్,అరవింద్,మణికంఠ, నరేందర్,వంశీ యాదవ్,రాహుల్, తదితరులు పాల్గొన్నారు




## మాన్సూన్ వాహనాలను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ జూన్ 3 (వాయిస్ టుడే) : జూబ్లీహిల్స్ ..వెంగళరావు నగర్ కృష్ణ కాంత్ వద్ద రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు మాన్సూన్ వాహనాలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, సర్కిల్ 19 డి సీ రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ప్రత్యేక సేవలు అందించేందుకు వీటిని ప్రారంభించామన్నారు. సమస్య ఉన్న ప్రాంతాన్ని తెలియజేస్తే జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్య, రాజ్ కుమార్ పటేల్, సిఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. డివిజన్ అధ్యక్షులు డి సంజీవ. కృష్ణమోహన్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



పటాన్ చెరు: పటాన్ చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు రైతుకు నిత్యం ఉపయోగపడే ట్రాక్టర్ నడుపుతూ అందరినీ అలరించారు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతులు అప్పులు, వడ్డీల పాలు కాకుండా పంటకు పెట్టుబడి కోసం రైతుబంధు ప్రవేశపెట్టి సంవత్సరానికి ఎకరాకు 10 వేల రూపాయలు అందిస్తున్నారని అన్నారు , రైతు బీమాతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఒక గుంట భూమి ఉన్న రైతు బీమా వర్తిస్తుంది అని తెలిపారు. దీనితో ఎంతోమంది రైతుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. పండించిన ప్రతీ గింజనూ కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చి వారికి అండగా నిలబడిందని తెలిపారు ఇలాంటి ప్రభుత్వాన్ని రైతులు వదులుకోబోరని అండగా ఉండి మళ్ళీ గెలిపించుకుంటారని తెలిపారు.




## ఐక్యతతో పోరాడితేనే మంచి ఫలితాలు

### వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలి

### ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య

జగిత్యాల(జూన్ 3,23)వాయిస్ టుడే : ముదిరాజ్ కులస్తుల్లో ఉన్న అనైక్యతతోనే అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పులి నర్సయ్య మాట్లాడారు. తెలంగాణ ఫిషరీష్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పిట్టల రవీందర్ ను నియమించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు ఉన్న అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అలాగే జగిత్యాల జిల్లాలో ఒక లక్ష్య పదివేల మంది ముదిరాజ్ కులస్తులు ఉన్నారన్నారు. జగిత్యాల నియోజకవర్గములో 24 వేల మంది ఉన్నా అభివృద్ధి ఫలాలు చేరడం లేదన్నారు. ఇందుకు మనలో ఐక్యత లోపంతోనే ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. గ్రామస్థాయిలో మన కుల సంఘాలు ఉన్నాయని అయినా పాలకులకు మన కులస్తులపై దృష్టి సారించలేకపోయారన్నారు. ముదిరాజ్ కులస్తుల్లో ఐక్యత కోసం నిరంతర ప్రకీయను చేపట్టనున్నామని నర్సయ్య తెలిపారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం, ఐక్యత కోసం తమ పోరాటం ఆగదని అన్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలని పులి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైలు ప్రమాదంలో మృతి చెందిన 250 మందికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మెఫా క్యాలండర్ ను, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఉత్తమ్ మహేష్, మేపా జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, పట్టణ అద్యక్షులు శ్రీనివాస్, గండి రమేష్, నెల్లి చందు, మల్యాల మండల అద్యక్షులు దొంతరవేని శేఖర్, పెద్ద గంగారాం, రవీందర్, పులి మహేష్, నర్సయ్య తోపాటు పలువురు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మక్తల్ జూన్ 3 (వాయిస్ టుడే): తేదీ:02.06.2023 నాడు రాత్రి 11:00 గం.ల సమయంలో చిట్యాల గ్రామ శివారు లో గల స్వరాజ్ ట్రాక్టర్ లో దొంగతనంగ ఇసుక ను నింపి మక్తల్ లో అమ్ముకోవడానికి అక్రమంగా తరలిస్తున్న ఇట్టి ట్రాక్టర్ ను పట్టుకొని డ్రైవర్ అయిన చిన్న రాజు లింగప్ప చిట్యాల గారి మీద కేసు నమోదు చేసినట్లు మక్తల్ ఐ పి పర్వతాలు గారు తెలిపినారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

### పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

బాలానగర్ : కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలా నగర్ డివిజన్ చెరబండ రాజు కాలనీకి చెందిన, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రాథమిక సభ్యత్వం కలిగిన ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా మృతి చెందిన కారణంగా వారి కుటుంబానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ తరపున శనివారం రూ.2 లక్షల చెక్కుని వారి సోదరుడు క్రాంతికి టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్ రావు, డా. సత్యం శ్రీరంగం అందజేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలియచేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సుమారుగా 30 వేల మంది సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని, సభ్యులందరికి కూడా ఉచిత భీమా వర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తల, పేదల సంక్షేమం కోసమే పాటుపడుతుందని తెలియచేశారు. అదేవిధంగా ప్రతీ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అండగా ఉంటూ ఆదుకుంటామని, అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి, బంధిగ బాల నర్సింహా, సయ్యద్ మిస్బా ఉద్దీన్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, నవీన్ గౌడ్, రిషి యాదవ్, అరుణ్, మహేందర్, భరత్, పుష్ప రాజ్, హేమంత్, మధు మోహన్, జావీద్ ఆలీ, సమీ, ప్రవీణ్, సిద్ధూ సింగ్, బాలానగర్ డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్ తదితలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య

బాలానగర్: గుర్తు తెలియని ఓవ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని రంగారెడ్డినగర్ లో గల సుప్రీం క్రేన్ కాంటా సమీపంలోని చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి (35) చీరతో ఉరేసుకుని వేలాడుతుండడాన్ని గురువారం క్రేన్ ఆపరేటర్ రవికుమార్ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం వద్ద పరిశీలించగా ఎటువంటి వివరాలు లభ్యం కాలేదు. మృతుడి ఎడమ చేతిపై అన్నయ్య అనే పచ్చబొట్టు ఉంది. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులకు కృతజ్ఞతగా ఉండండి

» గీతం పట్టభద్రులకు ఐఎస్బీ వ్యవస్థాపక డీన్ సూచన
» ఘనంగా గీతం 14వ పట్టభద్రుల దినోత్సవం
గోరటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్
» పట్టాలు అందుకున్న 1,,141 విద్యార్థులు




**పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్):** తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విద్యార్థులను పెద్ద చేస్తారని, అలాగే అధ్యాపకులు, విద్యావేత్తలను, వారందరికీ ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) వ్యవస్థాపక డీన్ ప్రొఫెసర్ ప్రమత్ రాజ్ సిన్హా ఉద్బోధించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో శనివారం నిర్వహించిన 14వ పట్టభద్రుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన స్నాతకోపన్యాసం చేశారు. తరగతి గది లోపల పాఠాల కంటే తరగతి గది వెలుపల పాఠాలు ముఖ్యమైనవి. ఈ పట్టభద్రుల దినోత్సవాన్ని మానసికంగా జ్ఞప్తిపెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. తన ఐఐటీ కాన్పూర్, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా జ్ఞాపకాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. తన ఉన్నతి కోసం తన తల్లిదండ్రులు ఎంతగా కష్టించారో వారు పోయాకే తెలిపిందన్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, విద్యార్థులు కెరీర్లో ముందుకు సాగేందుకు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

పట్టభద్రుల దినోత్సవంలో భాగంగా, తెలంగాణ శాసన మండలి సభ్యుడు, తెలుగు సాహిత్య ఔన్నత్యానికి విశేష కృషిచేసిన ప్రఖ్యాత రచయిత, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ గోరటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్ (డీ.లిట్) ఇచ్చి సత్కరించారు. ఎంఏ తెలుగు అత్తెసరు మార్కులతో ఉత్తీర్ణుడైన తనను గీతమ్ గౌరవ డాక్టరేట్తో సత్కరిస్తుందని తెలిసిన తన అమ్మ, మంచి ఔషధాలు రాయమని సలహా ఇచ్చిందని, అటువంటి గ్రామీణ నేపథ్యం తనదన్నారు. గీతంకు కృతజ్ఞతలు తెలియజేశారు. యురేనియం అవసరంలేకుండే శక్తిని సృష్టించాలని గీతం విద్యార్థులకు ఆయన సూచించారు. శాస్త్ర విజ్ఞానం ఎంత పెరిగినా సాహిత్య పాత్ర ఎప్పటికీ తరగదని, కవిత్వం సమాజమంతా భాగుండాలని కోరుకుంటుందన్నారు. గీతం- హైదరాబాద్ వార్షిక నివేదికను అదనపు ఉపకులపతి (ప్రో వీసీ) ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సమర్పించారు. గీతం, హైదరాబాద్ లో ప్రస్తుతం 55 మంది అంతర్జాతీయ విద్యార్థులతో సహా 7,500 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నట్టు చెప్పారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కెరీర్ను ఎంపిక చేసుకోవడంలో గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రం సహాయ పడుతోందని, దాదాపు 180కి పైగా కంపెనీలు గీతమ్ ను సందర్శించి, 700 మందికి పైగా విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్టు తెలిపారు. అత్యధిక వార్షిక వేతనం రూ.18 లక్షలుగా కాగా, మధ్యస్థ జీతం 5.1 లక్షలని, అదే ఎంబీఏ గ్రాడ్యుయేట్ల సగటు జీతం రూ.8 లక్షలని ప్రోవీసీ పేర్కొన్నారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో 1,265 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యుమానిటీస్ వంటి వివిధ విభాగాలలో డిగ్రీలు పొందడానికి అర్హత సాధించగా, 1,141 మంది విద్యార్థులు, 10 మంది పరిశోధకులు వ్యక్తిగతంగా హాజరై పట్టాలను స్వీకరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 21 మంది విద్యార్థులు బంగారు పతకాలు అందుకున్నారు. గీతం విద్యార్థులు నైతికత విషయంలో రాజీపడకుండా సమాజాభివృద్ధికి, దేశ ప్రగతికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

ఈ 14వ పట్టభద్రుల దినోత్సవంలో గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ్, ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రోవీసీలు డాక్టర్ గీతాంజలి బత్మనాబానే (మెడికల్ సైన్సెస్), డాక్టర్ కె.గౌతమరావు (క్యాంపస్ లైఫ్)టీ డీన్లు ప్రొఫెసర్ కె.శ్రీకృష్ణ (సెర్స్), ప్రొఫెసర్ సి.విజయశేఖర్ (ఇంజనీరింగ్), ప్రొఫెసర్ విభూతి సక్సేన్ (ఆర్కిటెక్చర్), సయ్యద్ అక్బరుద్దీన్ (కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ)బీ అమిత్ భద్ర (మేనేజ్ మెంట్)బీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల ఘర్షణ

**యాదాద్రి:** భువనగిరి మండలం బొల్లెపల్లి రైతువేదికలో దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడ్డుకున్నారు. రెండు నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకుండా, సంబరాలు ఎందుకని ప్రశ్నించారు. రైతు సమస్యలపై రాష్ట్ర ఆయిల్ పేడ్ చైర్మన్ కంచర్లరామకృష్ణ రెడ్డిని నిలదీసారు. కాంగ్రెస్ నాయకులను అడ్డుకునేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. దాంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరు వర్గాలు .. రైతు వేదికలోనీ కుర్చీలను విసిరేసుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం, జూన్ 3, (వాయిస్ టుడే న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం సవిటి గూడెం నకు చెందిన భూక్య నాగేశ్వరరావు గత నెల 23 న చింతూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శనివారం మృతుడు నాగేశ్వరరావు కుటుంబానికి 1994–95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్య స్నేహితులు రూ 60, 000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రెడ్డి ఉపేందర్ రెడ్డి, వెలగపూడి రజిత, సవలం విజయలక్ష్మి, గోపగాని సరిత, బైరెడ్డి సైదిరెడ్డి, ఓరుగంటి బిక్షమయ్య, రాగి అరుణాచారి ,సుంచులక్ష్మి, సింగు రామకృష్ణ, కొంగ వెంకటేశ్వర్లు, రావులపల్లి రామ్మూర్తి, సుంచు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 50 కిలోల బియ్యం, రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజమ్మ కి అందజేసిన-అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 03 వాయిస్ టుడే:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గుడిసెల రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించిగా రాజయ్య భార్య రాజమ్మ కూడా రోడ్డు ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉండగా వారి పరిస్థితిని తెలుసుకొని జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) 50 కిలోల బియ్యాన్ని, రెండువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు శనివారం రోజున అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి రాజమ్మ ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని, రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజమ్మకి అందజేశారు.

## ఘనంగా మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్:** ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను హరీష్ రావు వీరాభిమాని సింధె చంద్రం ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణంలోని సింధె చంద్రం నివాసం ఎదుట శనివారం ఘనంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరపడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్నాడు. ప్రతీ సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాల్ని జరుపుకోవడంతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు విరాభిమాని సింధె చంద్రం మాట్లాడుతూ తన దైవం మంత్రి హరీష్ రావు గారి పుట్టినరోజు వేడుకలను అభిమానులు, ప్రజల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ15వ అధ్యక్షుడు బాయికాడి ఆంజనేయులు, బుడగ జంగాల సంఘం నాయకులు చింతల దాశరథ మండల అధ్యక్షుడు కడమంచి చంద్రం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలు కాదు - కెసిఆర్ ప్రచార ఉత్సవాలు

**భువనగిరి,జూన్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) :** యాదాద్రి భువనగిరి జిల్లా లోని రాయగిరి ట్రిబుల్ ఆర్ రైతులను విడుదల చేయించాలని వారి కేసులను ఉపసంహరింపచేయాలని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రెటరీ జిల్లా లీగల్ అథారిటీ కె మురళీమోహన్ కు విన్నవించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవం పేరు మీద రైతు వేదికల దగ్గర జరుగుతున్నటువంటి రైతుల యొక్క సదస్సును శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ రైతులను రైతు బంధువు పేరు మీద దగా చేసి రైతులకు అందవలసిన సబ్సిడీలను అందివ్వకుండా రైతు ధాన్యాన్ని గిట్టుబాటు ధర మద్దతు ధర లేకుండా కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన ధాన్యాన్ని,కల్లాలలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడు లేక రైతు పూర్తిగా ఆరు కాలం శ్రమించిన పంట పూర్తిస్థాయిలో నష్టపోయి ఆవేదనతో ఆందోళన చెందుతున్నారన్నారు. వర్షం వచ్చి నారు పోసుకునే సమయం వచ్చినా కూడా పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాత్రింబవళ్లు రైతులు వాళ్ళ ధాన్యం వద్దనే పండుకొని కొన్ని కొన్ని ప్రాంతాలలో రైతులు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. దీనికి అంతటికి అనాలోచితమైనా కేసీఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, రైతుల పట్ల శ్రద్ధ లేని ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా రైతులను దగా చేస్తూ రైతులను దోపిడీ చేస్తూ ఇప్పుడు ఎన్నికలు వస్తున్న సమయంలో రైతులను మచ్చిక చేసుకోవడం కోసం రైతు సదస్సులు అని రైతులకు సన్మానం అని,రైతులకు విజ్ఞాన కేంద్ర వేదికలని ప్రచార ఆరభాటాలు చేస్తూ రైతులను



పూర్తిగా రైతుబంధు పేరుమీద ముంచి రైతులను అన్యాయం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై దశాబ్ది ఉత్సవాలలో కోట్లాది రూపాయలను వృధా చేస్తూ ప్రజాదరణ చేస్తూ టిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటూ రైతులను అవమానపరుస్తున్నారని, వెంటనే టిఆర్ఎస్ నాయకుల పట్ల రైతులు ప్రజలు ప్రజాస్వామికవాదులు అందరూ తిరుగుబాటు చేసి ఈ కేసీఆర్ ప్రభుత్వాన్ని రైతు వ్యతిరేక ప్రభుత్వంగా గద్దె దించేంతవరకు పోరాడాలని, అదేవిధంగా బాధితులను అకాలంగా అన్యాయంగా అరాచకంగా దళిత బహుజనులను జైల్లో పెట్టి జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు పైల్ల శేఖర్ రెడ్డి, వెంటనే వాళ్ళను బేషరతుగా విడుదల చేయించే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ షేక్ మదర్ పాష, బబ్బులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల మనోజ్, పట్టణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వడిచెర్ల శరత్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ రైతు విభాగం అధ్యక్షులు నాయిని వెంకటేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతుల సమస్యలు పరిష్కరించకుండా సంబురాల..?

రైతులు ప్రశ్నిస్తారనే భయంతో బైండోవర్
చెప్పింది వినడమే సంబురాల పరమార్థమా
తొమ్మిదేళ్ళ ధాన్యం సేకరణ నుండి అనుభవం పాఠాలు నేర్వ లేదా
ఇంకా ధాన్యం సేకరణలో సమస్యలు పరిష్కరించరా
ధర్మ కాంట తుకాన్ని పరిగణలోకి తీసుకోవాలి
కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 3 )వాయిస్టుడే:** రైతుల సమస్యలు పరిష్కరించకుండా సంబురాల..? రైతులు ప్రశ్నిస్తారనే భయంతో బైండోవర్ చేస్తున్నారు. చెప్పింది వినడమే సంబురాల పరమార్థమా..?? తొమ్మిదేళ్ళ ధాన్యం సేకరణ నుండి అనుభవం పాఠాలు నేర్వ లేదా. ఇంకా ధాన్యం సేకరణలో సమస్యలు పరిష్కరించరా..?? ధర్మ కాంట తుకాన్ని పరిగణలోకి తీసుకోవాలి అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుంచి కొనసాగుతున్న ధాన్యం సేకరణ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్లు గడుస్తున్న ధాన్యం సేకరణలోని సమస్యలను అధిగమించేందుకు, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. తొమ్మిదేళ్లుగా ధాన్యం సేకరణ చేస్తున్నా నేటికీ అదనపుతూకం, రవాణా సమస్య, అన్లోడింగ్ సమస్యలు రైతులను వేధిస్తున్నాయన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సేకరించి, మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, తొమ్మిదేళ్లుగా ధాన్యం సేకరిస్తున్నా అనుభవం పాఠాలు నేర్పడం లేదా అని ప్రశ్నించారు. రైతుల సమస్యలు పరిష్కారం పరిష్కరించకపోవడంతో, సంబురాల్లో రైతులు ప్రశ్నిస్తారనే భయం తో బైండోవర్ చేయడం దారుణమన్నారు. ధాన్యం సేకరణలో సంచికి నాలుగు కిలోల చొప్పున క్వింటాల్కు పది కిలోలు కోత విధిస్తున్నారని, నిబంధనలకు అనుగుణంగా శుద్ధి చేసిన తర్వాత అధికారులు ధ్రువీకరించినా కోత విధించడం దారుణం అన్నారు. ధాన్యం రవాణాకు లారీలు రావాలంటే రైతే మిల్లర్ తో మాట్లాడి అధిక తూకానికి ఒప్పందం కుదుర్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతుల సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించకుండా సంబురాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ధర్మకాంట తూకానికి అనుగుణంగా చెల్లింపులు చేయగలిగినప్పుడు రైస్ మిల్లర్ల దోపిడీ నుండి రైతులను కాపాడగలుగుతామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏకకాలంలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం నాలుగున్నర ఏళ్లు గడుస్తున్నా కేవలం రూపాయలు 35,000 మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. గతంలో పంట రుణాలపై నాలుగు శాతం వడ్డీ రాయితీ దీర్ఘకాలిక, మధ్య కాలిక రూనాలపై 6% వడ్డీ రాయితీ ఇచ్చామని, ప్రస్తుతం బీఆర్ఎస్ రాయితీలను పూర్తిగా నిలిపివేసిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయనంత కాలం బీఆర్ఎస్ నాయకులకు రైతాంగాన్ని ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో ఎక్కడ సాగు చేయడం లేదని ఉమ్మడి కరీంనగర్లో సాగు చేస్తున్న ప్రతి ఎకరం ఎస్సారెస్పీ ప్రాజెక్టుతోనేనని గుర్తు చేశారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నా కాల్వలు మరమ్మత్తు చేయడం లేదనీ, నీటిపారుదల శాఖలను కుదింపు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నూతన ఉద్యోగాల కల్పనకు మార్గదర్శకంగా భావిస్తే ప్రభుత్వ శాఖలను కుదింపు చేస్తూ ఉద్యోగాలను కనుమరుగు చేస్తున్నారన్నారు. పరిపాలన సౌలభ్యం పేరిట పది జిల్లాలను 33వ జిల్లాలుగా మార్చారని, ఖాళీలను మాత్రం పది జిల్లాల అధికారులతోనే సర్దుబాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు రూపాయలు 1,000 కోట్ల ప్రకటనలు ఇచ్చారని, ఈ నిధులను సద్వినియోగం చేసి స్థానిక సంస్థలకు బకాయిలు చెల్లిస్తే ఉపశమనం లభించేదని అన్నారు. రైస్ మిల్లులకు చేరిన ధాన్యం లోడు లారీలను ధర్మకాంట తూకం వేసి, ఆ మేరకు రసీదును నిర్వాహకులకు అందజేయాలి. ధర్మకాంట తూకాన్ని పరిగణలోకి తీసుకొని చెల్లింపులు చేయాలి.

## రైతుల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**చేవెళ్ల, జూన్ 3 వాయిస్ టుడే, ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బంధు పథకం దేశంలోనే ప్రఖ్యాతిగాంచిందని....రైతు బందు రైతులందరికీ పెట్టుబడికి ఆసరాగా ఉంటుందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ అవతరణ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా శనివారం శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామం, మహాలింగాపురం గ్రామాలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో రైతులు సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 24 గంటల ఉచిత కరెంటు, కాళేశ్వరం నీళ్లు వ్యవసాయానికి అందజేసి రైతుల కళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం సంతోషాన్ని చూస్తుందన్నారు. రైతు వేదికలను నిర్మించి రైతులకు మార్కెట్లో పంట డిమాండ్ ను బట్టి గిట్టుబాటు ధరలకు పండించిన పంటను అమ్ముకోవడం ,విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం వంటి వాటిపై సంబంధిత అధికారులతో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు రంగారెడ్డి జిల్లాలో ఉద్యాన పంటల సాగు 72,420 ఎకరాల విస్తీర్ణం సాగు చేయబడుతుందని 51 పైగా ట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ఉద్యాన పంటలైనటువంటి మామిడి, బొప్పాయి, జామ, కూరగాయలు, పువ్వులు మొదలైన ఉద్యాన పంటలను పండించుటకు జిల్లా భూములు అనుకూలమైనవిగా ఉన్నాయన్నారు. మార్కెట్ లో పండ్లకు, కూరగాయలకు, పువ్వులకు డిమాండ్ ఉండడంతో అధిక విస్తీర్ణంలో పండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, సన్నకారు రైతులు ,కూలీలు రైతులు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో ర్యాలీగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


**రఘునాథపల్లి, జూన్ 03, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జనగామ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ (అజయ్) ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వెనకాల గల రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అగ్రికల్చర్ ఆఫీసర్ కాకి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా జడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్ ),ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కొరకు సంవత్సరానికి రెండుసార్లు రైతు బందు పథకం కింద పెట్టు సాయం అందిస్తూ, రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూన్నారని వారన్నారు. అదేవిదంగా ప్రమాదవశాత్తు మరణించిన రైతుల కుటుంబానికి రైతు భీమా పేరుతో 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు అందిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని వారన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని వారు తెలిపారు. అనంతరం కొంతమంది రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిదంగా మిగతా గ్రామాల్లో క్లస్టర్ల వారీగా కంచనపల్లి , నిడిగొండ, కోడూరు, మాదారం, ఖిలాషాపురం, కోమల్ల రైతు వేదికల వద్ద రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిఓ కిరణ్ కుమార్,ఎంపీడీవో మహ్మద్ హాషీమ్, తహసిల్దార్ మహ్మద్ అన్వర్, జనగామ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

### బుగ్గారం మండలంలోని శేకల్ల క్లస్టర్ పరిధిలోని ..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 03,23)వాయిస్ టుడే:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుగ్గారం మండల కేంద్రంలోని షేకళ్ళ రైతు వేదికలో ఆరు గ్రామాల క్లస్టర్ వారిగా జరిగిన సమావేశంలో దార్శనికుడు గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు అదనపు కలెక్టర్ బి లత ల పర్యవేక్షణలో మండల ఎంపీపీ జడ్పీటీసీ భాధినేని రాజమణి – రాజేందర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్బిడి ఈ వెంకటరమణ, తహశీల్దార్ ఎండీ పారుక్,ఎంపిడివో తిరుపతి, మండల రైతు బంధు అధ్యక్షులు తాంధ్ర సత్యనారాయణ రావు , వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచిందర్ , క్లస్టర్ అన్ని గ్రామాల సర్పంచ్ లు వెల్గటూరి మమత – రమేష్ , కోల రాజు, దోరగండ్ల జగన్, బత్తుల తిరుపతి, దివ్య ప్రవీణ్, కారుకూరి రాధ సతన్న,ఎంపీటీసీలు గాలిపెల్లి మహేష్ ఎంపీటీసీ మద్దునూర్ మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు,నోముల శ్రీలత చుక్క రెడ్డి, ఊరిమట్ల లక్ష్మి బుచన్న (జిల్లా రైతు బంధు మెంబర్), రైతు బంధు అధ్యక్షులు గోలి తిరుపతి, సామ స్వామి రెడ్డి, ఏఈ వో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, అధికారులు, ప్రజలు రైతులు, మహిళలు నాయకులు పాల్గొన్నరు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా 2014–15 కు ముందు ప్రస్తుతం 2022–23 నాటికి సాధించిన అభివృద్ధి చాలా విలువైనది. గతంలో కేవలం ఒక కోటి 21 లక్షలు ఉన్న వ్యవసాయ సేద్యం ప్రస్తుతం రెండు కోట్ల 24 లక్షలకు చేరింది. అనగా గతంలో నీళ్లు లేక విద్యుత్ లేక భూములు నెలలు భారీ బావులు, బోర్లు ఎండిపోయి పంటలు పండించలేక అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడిందే కాకుండా ప్రభుత్వాలు ఇచ్చే అరకొర సహాయానికే ఆత్మహత్యలు అన్నట్టు ఎన్నో అవమానాలకు గురైంది రైతాంగం. మరి ఇప్పుడు ఆశయాల సాధకుడు భగవంతుని రూపంలో అవతార పురుషుడై తెలంగాణ సమాజాన్ని భుజాన ఎత్తుకొని రైతంగానికి ప్రజలకు అండగా నిలిచాడు. మరి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకుపోతూ దేశంలోనే ఆహార బండాగారంగా మొదటి స్థానానికి ఎగబాకుతుంది. ఐటీ రంగంలో పారిశ్రామిక రంగంలో విద్యుత్తు రంగంలో వ్యవసాయ రంగంలో ఎన్నో వనరులను సృష్టిస్తూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూ మన వైపు చూస్తున్నది. ప్రపంచం మన వైపు చూస్తున్నది ఎన్నో వేదికలపై ఎన్నో ఉత్తమ పథకాలు అందుకుంటూ తెలంగాణ ప్రభుత్వం కొత్త ఒరవడిలకు పురుడుపోసుకుంటుంది అని ఈ సభా వేదికగా తెలియజేయడం జరిగింది.

### మండలంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు.

**అశ్వాపురం, జూన్ 3: (వాయిస్ టుడే న్యూస్):** భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని అశ్వాపురం రైతు వేదిక, మొండికుంట కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్, తుమ్మలచెరువు రైతు వేదిక లలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తుమ్మల చెరువు రైతు వేదిక నందు జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి వ్యవసాయం లో జరిగిన పెను మార్పులు, అభివృద్ధి, రైతులను తెలంగాణ ప్రభుత్వం అనేక రంగాల్లో ఆదుకోవడం, 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా , సాగునీటి ప్రాజెక్టులు , మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగు చేసుకోవడం లాంటి అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేసి అధిక ఉత్పత్తులను చేసిన అశ్వాపురం గ్రామానికి చెందిన చిగురుపాటి భద్రయ్యను, ఆదర్శ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ కంచుకట్ల వీరభద్రం, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**రామకృష్ణాపూర్ జూన్ 03 (వాయిస్ టుడే):** పట్టణానికి చెందిన యోగ శిక్షకుడు ముషి ని వెంకటేశ్వర్లు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాజభవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా 365 రోజులు 108 సూర్య నమస్కారాలు విరామం లేకుండాచేసినందుకు గాను వెంకటేశ్వర్లు ను గవర్నర్ సన్మానించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 4 జూన్ 2023



# నటులకు ఆ ఆలోచనే ఉండకూడదు!

తెలుగులో వరుస సినిమాలతో జోరు చూపిస్తూ.. స్టార్ నాయికగా మెరుపులు మెరిపిస్తోంది శ్రీలీల. ఓ వైపు బాలకృష్ణ, పవన్ కల్యాణ్ లాంటి అగ్రతారలతో కలిసి నటిస్తూనే.. మరోవైపు రామ్, నితిన్, వైష్ణవ్ తేజ్ లాంటి యువ హీరోలతోనూ ఆడిపాడుతోంది. అయితే వరుసగా అగ్ర హీరోల సినిమాల్లో చేయడం వల్ల ఏదైనా ప్రత్యేక ముద్ర పడుతుందని ఎప్పుడైనా భయం కలిగిందా? అని ప్రశ్నిస్తే.. లేదంటూ తనదైన శైలిలో బదులిచ్చింది శ్రీలీల. "సీనియర్లతో వరుస సినిమాలు చేసిందని ఒకలా.. యువ హీరోలతోనే చేస్తోందని మరొకలా ఓ ప్రత్యేక ఇమేజ్ ఆపాదించే రోజులు ఎప్పుడో పోయాయి. జనం అసలలా ఆలోచించట్లేదు. చాలా అప్‌డేట్ అయ్యారు. ప్రాక్టికల్‌గా ఆలోచిస్తున్నారు. సినిమా అనేది ఒకరు సృష్టించిన కథ. దాన్ని తెరపైకి తీసుకొస్తున్నారంటే అందులోని పాత్రలకు సరిగ్గా సరిపోయే తారల్నే ఎంచుకుంటారు. మనకిచ్చిన ఆ పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేయగలుగుతున్నామా, లేదా? అన్నదే ప్రేక్షకులు చూస్తారు తప్పితే పక్కన ఉన్నది అగ్ర హీరోనా, యువ హీరోనా అన్న ఆలోచన వాళ్లకు ఉండదు. వాళ్లకే కాదు ఏ ఆర్టిస్ట్‌కు ఈ ఆలోచన ఉండకూడదు. అసలు వయసును ఎప్పుడూ దృష్టిలోకి రానీయకూడదు" అని చెప్పింది శ్రీలీల. ఆమె ప్రస్తుతం తెలుగులో 'గుంటూరు కారం', 'ఉస్తాద్ భగత్ సింగ్', 'ఆదికేశవ' చిత్రాలతో పాటు నితిన్, రామ్, విజయ్ దేవరకొండ తదితరుల సినిమాల్లో నటిస్తోంది.

# క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోండి




మెగాస్టార్ చిరంజీవి శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. తాను క్యాన్సర్ బారినపడువాడినని, ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం వల్లే తాను బతికానన్నారు. . సరైన సమయంలో ఆసుపత్రికెళ్లి కొలనోస్కోపీ చేయించుకున్నానని చెప్పారు. స్టార్ హాస్పిటల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తాను ఆరోగ్యంగా ఉంటానని అనుకుంటానని, రోజు ఎక్సైర్‌సైజ్ చేస్తుంటానని, హెల్తీఫుడ్, ఫైబర్ ఫుడ్ తీసుకుంటాను, నాకు న్యూట్రిషనిస్ట్ ఉంటాడు.. నాకు ఏ జబ్బురాదులే అనుకుంటాను.

ఏ బ్యాడ్ హాబిట్స్ లేవ్. ఎప్పుడో స్నేహితులతో వైన్ తీసుకుంటాను. స్మోకింగ్ అలవాట్లు లేవు. దాంతో ఎలాంటి క్యాన్సర్ రాదు అనుకోవడానికి లేదు. అలాంటి నేను ఏఐజీ హాస్పిటల్‌లో క్యాన్సర్‌కు చికిత్స తీసుకున్నాను. 45 సంవత్సరాలు దాటిన తర్వాత కొలన్ క్యాన్సర్‌తో బాధపడ్డాను. స్టేజ్-4 మాత్రమే దీన్ని గుర్తించే అవకాశం ఉంది. ఏఐజీ వెళ్లి డాక్టర్ నాగేశ్వర్‌రావును కలిశాను. పరీక్షల్లో పాలిప్స్ బయటపడ్డాయి. వెంటనే చికిత్స చేసి వాటిని తొలగించారు. క్యాన్సర్‌పై అవగాహన లేకపోయి ఉన్నా.. మనకు రాదులే అని మనపై మనకు నమ్మకం, నిర్లక్ష్య భావన ఉంటే.. ఒకటి రెండు సంవత్సరాల తర్వాత నా పరిస్థితి ఎలా ఉండేదో తెలిసేది కాదు. అవగాహన ఉండడంతో ఆసుపత్రికి వెళ్లడంతో చికిత్స తీసుకున్నారు. ఇది చెప్పేందుకు తాను భయటపడడం లేదు' అన్నారు. అభిమానుల కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తానన్నారు. హైదరాబాద్, జిల్లాల్లోనూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయిస్తానన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టుల కోసం స్టార్ హాస్పిటల్‌తో మాట్లాడానన్నారు. జీనోమిక్స్ టెస్టుతో ముందస్తుగానే క్యాన్సర్‌ను గుర్తించవచ్చన్న చిరంజీవి.. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్ క్యాన్సర్ నియంత్రణకు హబ్‌గా కావాలన్నారు.

# అంచనాలు పెంచేసిన రామ్

రామ్ పోతినేని హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న పాన్ ఇండియా మూవీ పతాక సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది. జీ స్టూడియోస్ సౌత్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. 'ఫైనల్లీ క్లైమాక్స్ షూటింగ్ పూర్తయింది. యాక్షన్ సీక్వెన్స్ కోసం 24 రోజులు చిత్రీకరణ చేశాం. ఇది క్లైమాక్స్ కాదు .. క్లై 'మ్యాక్స్' అని హీరో రామ్ ట్వీట్ చేశారు. పతాక సన్నివేశాలను 'మ్యాక్స్' అంటూ ఆయన పేర్కొని అంచనాలు పెంచేశారు. రామ్ హుషారుకి, ఎనర్జీకి లిమిట్స్ ఉండవు. అలాగే బోయపాటి శ్రీను సినిమాల్లో భారీతనానికి కూడా లిమిట్స్ ఉండవు. వీరిద్దరూ కలసి చేస్తున్న సినిమా ఏ స్థాయిలో ఉంటుందో తన ట్వీట్ ద్వారా హింట్ ఇచ్చారు రామ్. త్వరలో సినిమా టైటిల్, ఇతర వివరాలు వెల్లడించనున్నారు. విజయదశమి సందర్భంగా అక్టోబర్ 20న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.





# ఒడిశా రైలు ప్రమాదం.. హృదయం ముక్కలైంది

## సినీతారల ట్వీట్స్

హైదరాబాద్: శుక్రవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంతో ఒడిశా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటివరకూ 278 మంది మృతి చెందగా 900 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ మహా విషాదంతో సినీ ప్రముఖులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటిస్తూ ట్వీట్స్ చేస్తున్నారు.



"రైలు ప్రమాద దుర్ఘటన గురించి తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యాను. మృతుల కుటుంబాల గురించే చింతిస్తున్నాను. ప్రస్తుతం క్షతగాత్రుల ప్రాణాలను కాపాడటానికి రక్తం ఎంతో అవసరం. కాబట్టి పరిసర ప్రాంతాల్లో ఉన్న అభిమానులందరూ దయచేసి రక్తదానానికి ముందుకు రావాలని కోరుతున్నాను" – చిరంజీవి



"ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం గురించి విని నా హృదయం ముక్కలైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" – అల్లు అర్జున్

"ఇలాంటి ఘోర ప్రమాదం చోటుచేసుకోవడం నిజంగానే బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అలాగే క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" – సల్మాన్ ఖాన్

"రైలు ప్రమాద ఘటన నా హృదయాన్ని కలచివేసింది. నా బాధను మాటల్లో చెప్పలేకపోతున్నా. క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేయడానికి ముందుకు వచ్చిన స్థానికులకు ధన్యవాదాలు" – యశ్

"రైలు ప్రమాద ఘటనతో నా హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" – రష్మిక

# ఆదిపురుష్ కోసం స్వరకర్త.. బైకు యాత్ర!



ప్రభాస్ నటించిన పాన్ ఇండియా చిత్రం 'ఆదిపురుష్'. ఈనెల 16న విడుదల కానుంది. 6న తిరుపతిలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 'ఆదిపురుష్' స్వరకర్త అతుల్ ముంబై నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంలో పయనమయ్యారు. శనివారం ముంబైలో ఆయన బైక్ యాత్ర ప్రారంభిచారు. సోమవారంతిరుపతి చేరుకొంటారు. ఈ సినిమా కోసం ఆయన స్వర పరిచిన 'జై శ్రీరామ్' గీతాన్ని మంగళవారం తిరుమల శ్రీనివాసుడి పాదాలకు సమర్పించి ఆశీర్వాదం అందుకొంటారు. కృతిసనన్ సీత పాత్ర పోషించిన ఈ చిత్రంలో సైఫ్ అలీఖాన్ రావణ బ్రహ్మగా కనిపించనున్నారు. ఓం రౌత్ దర్శకత్వం వహించారు.

# నటిని అవుతానంటే నా తల్లిదండ్రులే వ్యతిరేకించారు

తాను నటిని అవుతానంటే తల్లిదండ్రులే అంగీకరించలేదని నటి ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. సినిమా పరిశ్రమపై తన ఇంట్లో వాళ్లకు మంచి అభిప్రాయం లేదని ఆమె అన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మాదొక మధ్యతరగతి కుటుంబం. నేను ఎం.బి.బి.ఎస్ పూర్తి చేశాను. వైద్యురాలిగానే కెరీర్ ఊహించుకున్నాను. కానీ, అనుకోకుండా నటిని అయ్యాను. ఇది విధి నిర్ణయం కావొచ్చు. అయితే, నాకు నటిగా అవకాశం వచ్చినప్పుడు ఇంట్లో వాళ్లు అస్సలు అంగీకరించలేదు. ఎంతగానో వ్యతిరేకించారు. సమాజంలో విన్న మాటల ప్రకారం సినిమా రంగంపై వాళ్లకు నెగెటివ్ అభిప్రాయం ఉండేది. దాంతో యాక్టింగ్‌ని గౌరవప్రదమైన కెరీర్‌గా వాళ్లు భావించలేదు. ఇప్పటికీ వాళ్లు నా కెరీర్ విషయంలో అంత సుముఖంగా లేరు. ఇక, నా దృష్టిలో సినీ పరిశ్రమలో కొనసాగడం అంత సులభమైన విషయం కాదు. ప్రతిరోజూ పోరాటం చేయాల్సి ఉంటుంది" అని ఆమె వెల్లడించారు.

